Reg. No. 757.

అభినవసరస్వతి

యమునోక మాసపత్రిక.

అష్టావధాని జనపాటి పట్టాభిరామశాస్త్రిచే
ప్రచురింపఁబడుచున్నది.

జానపాడు.

సంపుటము 16 | 1925 సం॥ జనవరి. | సంచిక 10.

విషయములు.

చందానిర్ణయము సంవత్సరమునకు.

ప్రధానపోషకులకు రు 25 0 0 సహాయులకు రు 5 0 0

పోషకులకు రు 10 0 0 చందాదారులకు 3 0 0

Printed at the Chandrika Press, Guntur,
and published at Janapadu bytheEditor, Astavadhani
Janapati Pattabhirama Sastry.

చందా దయచేసిన ప్రధానపోషకులు.

౧ రామశింగుగారు-నెల్లుట్లషాపురసంస్థానముల మేనేజరు- నెల్లుట్ల.

౨ బాకరాజు పరాంకుశరావు దేశముఖుగారు. యాడవరం.

౩ శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్ష స్వాములవారు

౪ శ్రీ శ్రీ జగద్గురు పుష్పగిరి స్వాములవారు

౫ రాజా బెల్లపురవల వెంకటరాఘవేంద్రరావు బహదరు జాగీరుదారుగారు, నవాబుపేట

పోషకులు.

౧ ఎనమండ్రి లక్ష్మీనరసింహముగారు, మర్చెంటు, బెజవాడ

౨ రాజా వెంకటాద్ర్యప్పారావు, బహదరుగారు, వుయ్యూరుయస్టేటు

౩ రాజామంత్రిప్రెగడ వెంకటహనుమంతరావు, రాఘవరావుగార్లు, లింగగిరి

౪ తంగెడ నరసింహారావుగారు, కరణం, పొగ్గంపాడు

౫ శ్రీరామయాంబికా పుస్తకభాండాగారము, లక్ష్మీనర్సాపురము

౬ లింగాల వెంకటరెడ్డి దేశముఖుగారు, కుందవరము

౭ చారబుడ్డి రత్నారెడ్డిపటేలుగారు, న్యాలపోగుల

౮ లింగాల సీతారామరెడ్డి బండారెడ్డి, దేశముఖుగార్లు నారాయణపురము

౯ టి. లక్ష్మణసింగుగారు, జోనగాం

౧౦ నెల్లుట్ల నరసింహారావుగారు, జోనగాం

౧౧ రంగాచార్యులుగారు, ముక్త్యారు, దేశముఖు, మసీదుపల్లె,

౧౨ చేకులపల్లి కృష్ణారెడ్డిగారు, కేశవాపురము

౧౩ శీతలసింగుగారు, మర్చెంటు, నాగవరము

౧౪ పిసుపాటి వెంకటరాయశర్మగారు, కరవది

౧౫ జాగర్లమూడి కుప్పుస్వామినాయఁడుగారు, కారంచేడు

౧౬ యార్లగడ్డ రంగనాయకులు నాయఁడుగారు, కారంచేడు

సహాయులు.

౧ వావిళ్ళ వెంకటేశ్వరశాస్త్రిగారు, చెన్నపట్టణము

౨ నడింపల్లి నరసింహారావుగారు, జిల్లా రిజిష్ట్రారాఫీసు, గుంటూరు

౩ కాచకొండ వెంకటరామయ్యగారు, యెనమదల

౪ బుడంపాటి సుబ్బయ్యగారు, మర్చంట్, కాకినాడ

౫ శ్యామంపంతుల వెంకటేశ్వరరావుగారు, తాలూకాదారు, మిర్యాలగూడెం

౬ పెద్దిభట్ల వీరయ్యగారు, ప్లీడరు, బెజవాడ

౭ నెల్లుట్ల కేశవరావు దేశముఖుగారు, నెల్లుట్ల

౮ రంగరాజు గోపాలకిషన్ రావు దేశముఖుగారు, షాపురం

౯ నారాయణరావుగారు, దాతారుపల్లె

౧౦ వేలూరి రామన్నగుప్తగారు - సదాశివునిపేట

అభినవసరస్వతి

సంపుటము ౧౬ | జానవాడ
రక్తాక్షి సం॥ పుష్యమాసము. | సంచిక ౧౦

స్మృతివిమర్శనము.

శారీరకధర్మబోధిని:—ఏతద్గ్రంథకర్తలు గుంటూరుజిల్లా రేపల్లెతాలూకా పల్లెకోనగ్రామవాస్తవ్యులగు చివుకుల లక్ష్మీనారాయణశాస్త్రిగారు. కూనేయను నొక జర్మనీదేశస్థుఁడు వ్యాపింపఁజేసిన తొట్టివైద్య మన్నరోగములను నివారింపఁజేయునని భారతీయు లనేకు లాచరించుచున్నారు. ఆరోగ్య మన్నిచికిత్సలంబోలె ననేకులకుఁ గలుగుచున్నది. కొందఱికిఁ గలుగకపోవుచున్నది. ఇయ్యది క్రొత్తగాఁగనిపెట్టఁబడిన యుత్తమచికిత్సయని పలువురు భావించుచున్నారు. ఇది యభినవవైద్యము కాదనియు నాయుర్వేదమే దీని బోధించుచున్నదనియు దుర్గమములైన తదాయుర్వేదస్థవిషయములు చరకధన్వంతర్యాదులు సుగమములుచేసియుంచిరనియు నీగ్రంథమునఁ జక్కఁగా నిరూపితము. వైద్యముతోడి పని రోగోత్పత్తి యనంతరముకాని తత్పూర్వము కాదు. మన్వాది స్మృతులయందును గౌతమీయాది ధర్మసూత్రములందును బాద్మాది పురాణములందును వేదములందును జెప్పఁబడిన మనమన వర్ణాశ్రమాచారములఁ జక్కఁగా నిర్వర్తించితిమేని రోగము లంకురింపనే యంకురింపవని లక్ష్మీనారాయణశాస్త్రిగారీగ్రంథమున సప్రమాణముగాఁ గనఁబఱచియున్నవారు. శరీరసంరక్షణకు మహర్షులచేఁ జెప్పఁబడిన శౌచాదినియమబద్ధ స్వధర్మాచరణముదప్ప వేఱొకమియు సాధన లేమి తెలుపునదగుటను కనే యీగ్రంథమునకు శారీరకధర్మబోధినియను పేరు తగియున్నది. కూనేగారుపదేశించిన లింగస్నానాదులుచేసెడిపని యంతయు మన కవశ్యానుష్ఠేయమైన శౌచవిధి చేసి తీరెడిని. ఈవివస్త్రలింగస్నానప్రాతస్స్నానాది కూనేప్రోక్తనియమములు పాపదాయకములగుటయేకాక యనారోగ్యకరములుగూడ నగునని శాస్త్రిగారు ఋజువుపఱచిరి. ఒకవేళఁగూనేప్రభృతులచేఁ జెప్పఁబడినచికిత్సలు రోగనివారణముగావించినను సార్వకాలమాచరింపఁదగినవి కావు. ఆచరించుట కష్టసాధ్యము ధనసాధ్యమును. రోగనివారణానంతర మానియమములఁ బాటింపకున్న మరల వ్యాధిచిహ్నము లేర్పడును. కావున జగదుపకారదీక్షితుండగు భగవంతునిచే వేదముఖమున నుపదేశింపఁబడి స్మృతిపురాణరూపమున జగద్విఖ్యాతములైయుండు ధర్మముల గుర్తెఱింగిన వారలకుఁ బాశ్చాత్యచికిత్సలు బుద్బుదప్రాయంబులుగఁ దోఁపకమానవు. అట్టిపూర్వాచారము లన్నియుఁ బ్రకృతము నామమాత్రావశిష్టములై హేయములుగ నలనాటులుగ స్వీకరింపఁబడుచున్నవి

దీనికంతకుఁ బాశ్చాత్యనాగరకతయే మూలకారణము. తన్నాగరకతాప్రవాహమువచ్చి సనాతనమతాచారముల ముంచివేయుచున్నది. కాఁబట్టి ప్రతిభారతీయుఁడును మన ధర్మములఁ బాటించి శరీరారోగ్యమొందుట శ్రేయస్కరము. విదేశీయులనుగాని యాయుర్వేదీయులనుగాని యాశ్రయింపవలసిన పనిలేకయే మనపూర్వులు సహజము గాఁ బ్రతిదిన ముషఃకాలప్రభృతి నిదురించువఱకును మనకునియమించిన శౌచస్నానాది కర్మములమూలమున నారోగ్యభాగ్య మనుభవింపఁగలవారము. అవియన్నియు నీగ్రంథ మునఁ బ్రకటీకృతములు. కావున నీగ్రంథము సత్కర్మానుష్ఠానతత్పరులగు నారోగ్య కాముల కవశ్యము పఠనీయము. ఇది క్రౌన్ సైజున 90 పుటలగ్రంథము. భాష సుగ మము. 'మిగత కూర్చొని అతికారము సకలవిద్దియలు' మున్నగు స్వల్పదోషములు సవరించిన భాషావిషయమునఁగూడ నిర్దుష్టము. దీనివెల 0-10-0. వలయువారు చివుకుల లక్ష్మీనారాయణశాస్త్రిగారు; మారీసుపేట, తెనాలి; గుంటూరుజిల్లా యని వ్రాసి కొనవలెను.

దేవీభాగవతవిచారము.

దేవీభాగవతమహాపురాణత్వవిచారమనియు దేవీభాగవతప్రాశస్త్య మనియు రెండువ్యాసములు మహావాది పాండురంగశాస్త్రిగారును దేశులపల్లి కృష్ణారెడ్డిగారును వ్రాసియీయ నీపత్రికయందుఁ బ్రచురించియుంటిమి. వానియెడలఁ గొందఱు విరు ద్ధాభిప్రాయులై మామీఁదికే దాడివెడలుచున్నవారు. అందుఁగొందఱు మాతో ముఖా ముఖిగనే వివదింపవచ్చువారును గొందఱు సభలుచేయింతుమని బెదరించువారును గొంద ఱుత్తరములు వ్రాయువారును నైయున్నవారు. వానిలో నొకయుత్తర మిటఁ బ్రచురించి దానిక్రిందఁ బ్రత్యుత్తరముగూడఁ బ్రచురించుచున్నవారము. అదియే యం దఱును బ్రత్యుత్తరముగా భావింతురుగాక!

యజనాది షట్కర్మనిరతులయి వేంచేసియున్న పట్టాభిరామశాస్త్రులగారికి దండములు ... ... తర్వాతను

మనవి యిదికదా! తాము దేవీభాగవతమును సిద్ధాంతపరచుటకై మాసపత్రికలో విష్ణుభాగవతమును తిరస్కరించునటుల వ్రాస్తువున్నారు. మావంటివారికి శానచిత్రము తోస్తది. కారణం పూర్వంనుండివున్న పండితులు దేవీభాగవతమును తీసుకోక విష్ణు భాగవతము పారాయణం ముఖ్యమని సిద్ధాంతపరచిరి. వారు నేడు తమకు యీవిధ ముగ ప్రకటనచేయుమని అచ్చువేయించినవారియెదుట గడ్డికోయుటకు ఉపయోగింప బడినట్టు తోస్తున్నది. కాని దేవీభాగవతమునకు విష్ణుభాగవతమునకు హస్తిమశకన్యా

యును యేవిధముగనో తమయిష్టంబుతోఁచు అభిప్రాయము కార్తికమాసపత్రికలో తెల్పవేసేది. పండితులయెదుట వేయనాతుంది, కాన విచారంగ శ్రుతిశాస్త్రములవలన తమఉద్దేశము ప్రకటన చేసెద. ... ...

లక్ష్మారెడ్డి క్షీరసాగరం

మహారాజశ్రీ తోర్లకొండ లక్ష్మారెడ్డిగారికి.

అనేకాశీర్వచనములుచేసి విన్నవించుకొనునది.

అయ్యా !

మీయుత్తరము నాకుఁజేరులోపలనే కార్తికమాసపత్రిక ప్రచురింపఁబడియుండెను. మార్గశిరమాసమునఁ దీరికలేక ప్రత్యుత్తర మీయనైతిని. దేవీభాగవతమును సిద్ధాంతపఱచుచున్నవారు వేఱుగానున్నారని మీకుఁ దెలిసియేయున్నది. కాని విలేఖరుల వ్రాతలకుఁ బత్రికాధిపతులుత్తరవాదులు కారను పత్రికానియమము తెలియక యిట్లు వ్రాసితిరి. ఇంతవఱకు నేను దేవీభాగవతమును సిద్ధాంతపఱుపను లేదు; విష్ణుభాగవతమును తిరస్కరింపను లేదు. అట్టి యితరులవ్యాసములు ప్రచురించితిని. హేతుశూన్యములగు దూషణములులేకుండ సప్రమాణములగు తద్వ్యాసములమీఁది ఖండనవ్రాసి మీరుగాని యితరులుగాని పంపినచో మాపత్రికలోపలఁ బ్రచురించుటకు సిద్ధముగానున్నవాఁడను. ధర్మవిషయములైన సాంఘికవ్యాసముల నెవరుపంపినను బత్రికలు ప్రచురించి తీరవలయును. అటువంటివి ప్రకటింపకున్నచోఁ బత్రికాధిపతులు పక్షపాతులగుదురు. కాన నిట్టి నిందారోపము నాపైఁ జేయకుండుటకుఁ బ్రార్థితులు. ఉభయవాదములు నీక్షించినతర్వాత నాయభిప్రాయ మీయవలసియున్న నిత్తునుగాని ప్రస్తుతమే యీయఁదగినంత ప్రసక్తి యింకను గనఁబడనందున దద్విషయమై విరమించితిని. ఈ భాగవతవివాదము బహుకాలమునుండియు జరుగుచున్నదికాని క్రొత్తదికాదు. పూర్వపండితులు గూడ భిన్నాభిప్రాయులయియే యున్నారు. దేవీభాగవతపక్షపు వ్యాసములఁదీసికొనుటకుఁగాని మదభిప్రాయమిచ్చుటలో నాలసించుటకుఁగాని యదియే కారణమైయున్నది. మీరు కాని మఱియొకరు కాని వ్యాసములఁబంపఁదలఁచినచో మీయుత్తరమునం బోలె గ్రామ్యభాష నడపక గ్రాంథికభాష నుపయోగింపవలసియుండునని మనవి చేయుచున్నాను— చిత్తగింపుఁడు,

జా॥ పట్టాభిరామశాస్త్రి.

బ్రాహ్మణేతర బ్రాహ్మణద్వేషము.

బ్రాహ్మణేతరులకు బ్రాహ్మణులపైఁగలద్వేషమునకుఁ గారణము ప్రస్తుతకాలపు

రాజకీయోద్యోగము లన్నియు బ్రాహ్మణు లాక్రమించుకొనియుండుటయనియు బ్రాహ్మణేతరులమనిచెప్పికొను శూద్రుల కందఱుఁ జోటీయకపోవుటయనియుఁ గావున బ్రాహ్మణు లాయుద్యోగములను శూద్రులకు వదలినచోఁ బైద్వేషము తొలఁగుననియుఁ గొందఱు వ్రాయుచున్నారు.

అది సత్యము కావచ్చును. ఆవిషయమై మఱియొకసారి ముచ్చటింపఁదలఁచి యట్టిద్వేషమునకు ముఖ్యకారణమని నాకుఁదోఁచిన మఱియొక విషయమునుగూర్చి యిపు డీక్రింద ముచ్చటించుచున్నారము. పాఠకులు సావధానముగఁ దిలకించి ప్రయోజనము గాంచెదరుగాక.

ఇంగ్లీషుభాష భారతవర్షమున వ్యాప్తిఁగాంచ నారంభించినవెనుకఁ గ్రమముగ బ్రాహ్మణభక్తి తొలఁగి యాస్థానమున బ్రాహ్మణద్వేషము వొడము నారంభించినది. తుద కీనాఁటి కీదేశమునఁగల బ్రాహ్మణద్వేషులసంఖ్య బ్రాహ్మణభక్తులసంఖ్యకుఁ దీసిపోనిస్థితికి వచ్చినది. అట్టి బ్రాహ్మణద్వేషు లందఱును బ్రాహ్మణేతరులేయని చెప్ప వలను పడదు. వారిలోని బ్రాహ్మణులసంఖ్య బ్రాహ్మణేతరులసంఖ్యకుఁ దీసిపోదని యొకింత ధైర్యముతోఁ జెప్పవచ్చును. ఇట్లీనాఁటి బ్రాహ్మణేతరులకేగాక బ్రాహ్మణులకుఁ గూడఁగలిగిన బ్రాహ్మణద్వేషమునకుఁ గారణ మీక్రింద విచారింపఁబడును.

పై బ్రాహ్మణద్వేషులు వ్రాయు వ్రాఁతలను బుస్తకములను వారిచ్చు నుపన్యాసములను బట్టిచూడ వారిలో నూటికిఁ దొంబదితొమ్మిదిమంది ప్రత్యక్షముగనో పరోక్షముగనో యింగ్లీషుభాషతోడను పాశ్చాత్యనాగరకతతోడను గొలఁదిగనో గొప్పగనో సంపర్కముగలిగినవారలే యనుట నిర్వివాదాంశము. ఇఁక వారికి బ్రాహ్మణులపై ద్వేషమునకుఁ గారణ మేమనఁగా మొదట మానవజాతియంతయు నొక్కటిగనే యుండెడిదనియు బ్రాహ్మణక్షత్రియవైశ్యాది జాతిభేదములు తొలుత లేవనియు నట్టిజాతిభేదములు మధ్యకాలమునఁ గల్పింపఁబడినవనియు వారు దృఢముగ నమ్మియున్నారు. అందుచేతనే పై నవనాగరకులు పెక్కురు వివాహములు మొదలగు సంబంధముల విషయమున విధిలేక యింకను గొంతవఱకు జాతిభేదములను బాటించుచున్నను దక్కువకులము వారిచేతి నీరుద్రావుట యట్టివారువండినపదార్థములను దినుట మొదలగు కార్యములయం దెట్టిభేదమును బాటింపకయే మెలంగుచున్నారు. కొందఱు బహిరంగముగ నట్లొనర్పఁజాలకున్నను, సమయముచిక్కినప్పుడు చాటుగనో మాటుగనో యట్లు చేయుచునే యున్నారు. వివాహాదిసంబంధములందుఁగూడ జాతివివక్షత లేకయే మెలఁగుట కిటీవలఁ గొంద ఱారంభించుచున్నారు.

అంతియ కాక భారతవర్షమున బ్రాహ్మణాదిజాతిభేదములుగలుగుటకు ముఖ్యకారకులు బ్రాహ్మణులేయని పై బ్రాహ్మణద్వేషుల తలంపు. తొలుత నెట్టిజాతిభేదములు నెఱుఁగని జనులలోఁ గొంచెము తెలివితేటలుగల కొందఱు స్వార్థపరులు బయలుదేరి తక్కినజనులనుగూడ వారివారి గుణభేదములనుబట్టి వేఱువేఱుసంఘములుగఁ జీలఁదీసి యొక్కొక్కసంఘమున కొక్కొక్క వృత్తినంటఁగట్టి తాముమాత్రము మెట్టికష్టమును బడ నక్కఱలేకయే తమరిని దక్కినసంఘములవారు పూజించి గౌరవించుచుండవలెనని యాసంఘములకు బోధించిరనియు నట్లుబోధించినవారిసంతతియే యిప్పుడు బ్రాహ్మణులమనిచెప్పుకొనువారలనియుఁగూడఁ బై బ్రాహ్మణద్వేషు లందఱును దలంచుచున్నారు. మఱియును పైబ్రాహ్మణులు తక్కిన సంఘములకు నొక్కొక్కదానికొక్కొక్క పేరుపెట్టి యవి జాతులనిచెప్పి యట్టిజాతు లొకదానితో నొకటి భోజనప్రతిభోజనములును వివాహాది సంబంధములును సలుపరాదనియు నెవరిజాతిధర్మము వారు మీఱరాదనియు నిట్టివే నెన్ని కట్టుబాట్లను దమయిచ్చచొప్పున నేర్పఱచి యాకట్టుబాట్లను వేదములందును ధర్మశాస్త్రములందును వ్రాసి యాకట్టుబాట్లను మీఱి నడచినచోఁ బాపమువచ్చునని కూడఁ బై వేదాదులందు వ్రాసిరనియు నట్టివేదాదివిద్యలను దాముతప్ప శూద్రులు నేర్చుకొనరాదనియు నట్లు నేర్చుకొనినవారి చెవులలో సీసము కఱగి పోయవలసినదనికూడ వ్రాసి యాశూద్రజాతియందుఁ దమకుఁగల సహజద్వేషమును వెల్లడించిరనియుఁ గాని పైయితరజాతులవార లమాయకులును నవివేకులును నగుటచేత బ్రాహ్మణులవలె గడుసుఁదనముగలవారు కాకపోవుటచేతను బ్రాహ్మణులమాటలు నమ్మి యాప్రకారము నడచి బ్రాహ్మణులచేతి కీలుబొమ్మలై చెడిపోయిరనియునుగూడ నిప్పటికాలపు బ్రాహ్మణద్వేషులు గట్టిగా నమ్మియుండిరి.

బ్రాహ్మణాది జాతిభేదములేని విదేశీయులు నితరమతస్థులు నన్యోన్యభోజన ప్రతిభోజన వైవాహికాది సంబంధములతో నొప్పియుండుటచే వారియందైకమత్యముగలదనియు, భారతీయులం దది లేకపోవుటకుఁ బైజాతిభేదమే హేతువనియుఁగూడ వారు భ్రాంతినొందుచుండిరి. అందుచే దాని నెట్లయిన నిర్మూలించినఁగాని మనసంఘము బాగుపడదని వారు నమ్మియుండిరి. వారిదృష్టిలో వర్ణభేదము సంఘానర్థదాయకముగను, నన్యాయవిలసితముగను గన్పట్టుచుండెను. అట్టివర్ణభేదమునకు మూలకారణము బ్రాహ్మణజాతియని వారు నమ్ముటచే నాజాతియందును దాని యాచారవ్యవహారములందును వారి కసహనమును నిర్లక్ష్యమును జనించినవి.

బ్రాహ్మణజాతినిగూర్చి బ్రాహ్మణద్వేషులకుఁగల యూహలు పైన వర్ణింపఁబడిన విధముగ నుండుటయే వారికిఁగల బ్రాహ్మణద్వేషమునకు నొకముఖ్యహేతువని

మాయభిప్రాయము. మాయభిప్రాయము సరియైనదనుట కాధారమేమన, బ్రాహ్మణేతరప్రముఖులలో నొకరగు త్రిపురనేని రామస్వామిచౌదరిగారిచే వ్రాయఁబడిన 'శంబుకవధ'యు 'కురుక్షేత్రసంగ్రామము' నను నాటకములు రెండును ప్రబలసాక్ష్యములు. పూర్వాచారపరాయణులతోడ వారివారికిఁగల సంబంధముల ననుసరించి జాతిభేదములను పాటించుటలోఁ బైబ్రాహ్మణద్వేషులయం దాచరణభేద మున్నను జాతిభేదములను గూర్చిన హృదయగతవిశ్వాసములు పైన వర్ణింపఁబడినట్లొక్కతీరుననే వారలందఱికినిగూడనభిప్రాయభేదములులేక యలరారుచున్నవి. అందుచే జాతిభేదములను బ్రాహ్మణజాతిని గుఱించిన పైవారియభిప్రాయము లెంతవఱకు సహేతుకములో యిఁక విచారించిచూతము.

ఇప్పటి బ్రాహ్మణద్వేషులు తలంచెడివిధముననే బ్రాహ్మణాదిజాతులేర్పడుట సత్యమైనచో వారుతలంచినట్లు బ్రాహ్మణజాతి నింద్యమైనదేయని మనమందఱము నంగీకరింపక తప్పదు. కావున నదిసత్యమగునో కాదో మనము విచారింపవలసియున్నది. ఏదైనఁ గడచినసంగతి సత్యమో యసత్యమో యెఱుఁగవలెనన్నచో నందులకు మూఁ డాధారములు గలవు. ఏవనిన

౧ ఆసమయమునందుండి యాసంగతి కన్నులారఁ గాంచినవారిమాట యొకటి;

౨ అట్లుగాంచినవారిచే వ్రాయఁబడిన గ్రంథములును వ్రాఁతలును రెండవది;

3 ఆసంగతినిగూర్చిచెప్పెడివా రాకాలమున నుండి యాసమయమును గన్నులారఁ గాంచకపోయినను వారు త్రికాలవేదులైయుండి తమ దివ్యజ్ఞానముచే నాసంగతి యెట్లుగడచినదో తెలిసికొని చెప్పఁగలవారైనచో వారిమాటలుగాని వ్రాఁతలుగాని మూఁడవయాధారము. పైమువ్వురును రాగద్వేషాదిరహితులై యుండవలెను.

ఇప్పటి బ్రాహ్మణద్వేషులు జాతుల యుత్పత్తికాలమున నుండి స్వయముగఁ జూచినవారుగారు. ఏలనన వీరుపుట్టకపూర్వమెన్నియో కోట్లసంవత్సరములక్రిందటనే జాతులు గల్గినవి. కావున వీరివిషయమున మొదటియాధార మన్వయింపదు. ఇఁక రెండవ యాధార మన్వయించునేమో చూతము. వీరికిఁ బైచరిత్రవిషయములు నేర్పినవి హిందూదేశచరిత్రలను పుస్తకములు. అందలివ్రాఁత లాధారముచేసికొనియే యిప్పటి బ్రాహ్మణద్వేషులు పైవిధములగు నూహలకుఁ దమమనస్సులం దెడమిచ్చియున్నారు. కాని యాపుస్తకములనువ్రాసిన యాధునికవిదేశీయవిద్వాంసులుసహిత మిటీవలివారలే యగుటచేతను వారువచ్చుసరికే భారతవర్షమునఁ బైజాతు లున్నవని వారు వ్రాసియుండుటచేతను వారుజాతులయుత్పత్తికాలమున మనదేశముననుండి కన్నులారఁగాంచినవారు

గారు. కావున వారివ్రాఁతలవిషయమున రెండవయాధారముగూడ నన్వయింపదు. పై హిందూదేశచరిత్రలనువ్రాసిన విదేశీయవిద్వాంసులకుఁ ద్రికాలవేదిత్వమున్నట్లుగాని దానిసహాయముననె తాము భారతవర్షపుచరిత్రను గడచిపోయినదానిని దెలిసికొని పిమ్మట హిందూదేశచరిత్రలను వ్రాసితిమనిగాని వారచ్చటనుగూడ వ్రాసికొనినట్లు గానరాదు. మీదుమిక్కిలి యీదేశమునఁ దమకు దొరకిన తాళ్లు రప్పలు శాసనములు చెట్లుబండలు మొదలగువాని యాధారముచేతనే పై హిందూదేశచరిత్రలు వ్రాయంబడినట్లు గ్రంథములే సాక్ష్యమిచ్చుచున్నవి. కాఁబట్టి యిచట మూఁడవయాధారమగు త్రికాలవేదిత్వముగూడ నన్వయింపదు. దీనినిబట్టిచూడఁగా మొదట విదేశీయవిద్వాంసులును పిమ్మట వారిమార్గమునే యనుసరించి స్వదేశీయులగు నాధునికచరిత్రకారులును గూడ వ్రాసిన హిందూదేశచరిత్రలందు వర్ణింపఁబడిన మనదేశముయొక్కయు జాతులయొక్కయుఁ చరిత్రవిషయములు సత్యమని వ్రేలుమడచి లెక్కింప నొక్కయాధారమైనను లేదని స్పష్టపడినది. వా రాధారముగఁగొనిన శాసనాదులైనను మధ్యకాలమున దానధర్మాది సత్కార్యములొనర్చిన ప్రభువులుమున్నగువారి దానవిషయములను బ్రకటించుటకు వారిచే వ్రాయింపఁబడినవేగాని ప్రాచీనకాలపుచరిత్రవిషయములను దెలుపుటకై ప్రాచీనులచే వ్రాయఁబడిన చరిత్రగ్రంథములుగావు. అట్టివానియాధారమున వ్రాయంబడిన చరిత్రలు కేవల మూహలతోఁ గూడినవేగాని యంతకంటె వేఱేమియుఁ గావు. అట్టియూహ లనుమానప్రమాణములు కాఁజాలునుగాని కేవలసత్యములని ఱాయి గ్రుద్దిచెప్ప వీలుండదు. అనుమానమునందైనను గొంత సత్యముండరాదాయనిన నుండవచ్చునుగాని యట్టిసత్య మూహించువారికిని నూహింపఁబడువారికిని గల సంబంధము ననుసరించియుండును. అనఁగా నెక్కువసంబంధముగల దానివిషయమైచేయఁబడు నూహలం దెక్కువసత్యముండుట కవకాశముగలదు. అట్లే తక్కువసంబంధముగల విషయమునఁ దక్కువసత్యముండును. ఇఁక విదేశములనుండివచ్చిన పైచరిత్రకారులకును భారతవర్షమునకును గలసంబంధ మెట్టిదో విచారింతము. వారికీదేశము క్రొత్త. ఇందలి భాషలు రావు. ఈదేశీయుల మతసాంఘికాచారవ్యవహారాదు లగమ్యగోచరములు. సాంప్రదాయరహస్యములు తలక్రిందుగఁదపస్సుచేసినను నీజన్మమున బోధపడవు. ఇఁకనిట్టిదేశమును గూర్చియు దేశీయుల చరిత్రనుగూర్చియుఁ బైవిదేశీయులూహించు నూహలలో నూటికొక్కటియైనను సత్యముకాఁజాలునని బుద్ధిమంతు లనఁ జాలరు. కావున హిందూదేశచరిత్రలందుఁ జెప్పఁబడిన మన ప్రాచీనకాలపు చరిత్రవిషయము లన్నివిధముల నిరాధారములని స్పష్టమగుచున్నది. ఇట్టియసత్యచరిత్రవిషయములే యీనాఁటి విద్యార్థులకును విద్యావంతులకును గూడ గాఢముగ మనములందు నాటుకొని వేళ్లుదన్నుకొని నోచు

దేశమునకు వ్యాపించియున్నవి. ఆ తప్పు టూహాలేసుండీ యిప్పటి బ్రాహ్మణద్వేషమునకును దశమూలమున వైదికధర్మవిధ్వంసమునకును హేతువులైనవి.

వినుఁడీ మన జాతులయొక్కయు దేశము యొక్కయు ప్రాచీనకాలపు సత్యచరిత్ర నెఱుంగ నాధారము లేమైనఁ గలవాయనినఁ గలవు. అవియే మన వైదికమతగ్రంథజాలములగు శ్రుతులు స్మృతులు పురాణములు నితిహాసములు మున్నగునవి. అందుఁ దొలి యాధారమగు శ్రుతులు (వేదములు) సృష్టికర్తయగు పరమేశ్వరునిచే బ్రహ్మకు నొసంగఁబడి గురుశిష్యపరంపరగా ననాదినుండియు వచ్చుచున్నవి. అందలియర్థమే మహాత్ములచేఁ దక్కిన గ్రంథములుగ వ్రాయఁబడినది. వారు తపస్సంపన్నులుగ త్రికాలవేదులును గూడ నగుటచేఁ దమ దివ్యజ్ఞానసహాయమున సృష్టివిధానమును సమగ్రముగఁ బరిశీలించి వేదార్థముతో సరిపోల్చి చూచి యప్పుడు దానిని గ్రంథస్థము చేసి యుండిరి. మఱియును వారు నేఁటి విదేశీయ చరిత్రకారులవలె మధ్యకాలమునఁ గ్రొత్తగా నిచటికి వచ్చినవారు గారు. ఇచ్చటి మహాసాంఘికసాంప్రదాయరహస్యములను సృష్టిప్రభృతి సమగ్రముగ నెఱింగినవారు, ఈ దేశమునఁ బుట్టినవారు, ఇచ్చటనే పెరిగినవారు, ప్రాచీనకాలమున నున్నవారు, కాని మధ్యకాలమున వచ్చినవారు గారు. మఱియును సంసారసౌఖ్యములను వదలి దయాసత్యతపశ్శౌచాది సద్గుణసంపన్నులై రాగద్వేషభూయిష్ఠమగు సంసారమును బరిత్యజించి యడవులందుఁ గాయలు నాకులు దిని జీవనము చేసెడివారు. నిరుపమాన మేధావంతులని మాక్సుముల్లర్ మొదలగు పాశ్చాత్య పండితశిఖామణులచేఁగూడ నుతింపఁబడినవారు. మీఁదుమిక్కిలి మనకందఱకు మూలపురుషులు. మనము వారిసంతతివారమే సుండీ. అట్టిసద్గుణసంపన్నులగు మహాత్ములు వారి సంతతివారమగు మన మేలునుగోరి సత్యము నుపదేశింతురా లేక మన నాశనముఁగోరి యసత్యములను బోధింతురా ? వారు మన నాశనమే గోరినచో మనసంఘమింతదూరమురాక పుడమిలోనే యంతరించియుండెడిది. అట్టి దయార్ద్రహృదయులును నిరపేక్షులును విరాగులును లోకైకక్షేమాభిలాషులు నగు మహాత్ములు స్వార్థపరులై స్వజాత్యౌన్నత్యమును గోరి ప్రజలలో జాతిభేదములను గల్పించి వేదములను గల్పించి వ్రాసిరనుటకంటె ఘోరమహాపాతకము మఱియొకటియుండునా ?

అట్టిమహాత్ములచే వ్రాయఁబడిన స్మృతిసూత్రపురాణేతిహాసాది గ్రంథములన్నియు జనులలో జాతిభేదము సృష్ట్యాదియందే పరమేశ్వరునిచేతనే గావింపఁబడినదనియు జనులకు జాతి జన్మచేతనే గలుగును గాని గుణకర్మలచే రాదనియు నేకగ్రీవముగఁ జాటి చెప్పుచున్నవి. అందులకు శాస్త్రప్రమాణములు పెక్కుగలవు. కాని గ్రంథవిస్తరభీతిచే

నొక్క దానినిమాత్రము స్కాందపురాణాంతర్గత సూతసంహితయందలి శివమాహాత్మ్య ఖండమున జాతినిర్ణయకథనమను నధ్యాయమునుండి ఈదిగువ నెత్తిచూపుచున్నాము.

శ్లో॥ సర్వేషాం జన్మనా జాతి ర్నాన్యథా కర్మకోటిభిః।
పశ్వాదీనాం యథా జాతి ర్జన్మనైవ నచాన్యథా॥

హి తో ప దే శ ము.

కావున బ్రాహ్మణద్వేషులగు నో బ్రాహ్మణ బ్రాహ్మణేతరసోదరులారా! జాతిభేదమునకుఁ గారణము బ్రాహ్మణులను దురభిప్రాయమును నందుచేఁగల్గిన బ్రాహ్మణద్వేషమును దూరముగ విడనాడుఁడు. మనప్రాచీనచరిత్రకారులగు మహర్షులువ్రాసిన పురాణేతిహాసాదులందలి ప్రత్యక్షరమును సత్యమేయనియు నవిమాత్రమే మన యథార్థచరిత్రవిషయములను బోధించు గ్రంథములనియుఁ దద్వ్యతిరిక్తములగు నాధునికచరిత్రలందలి విషయములన్ని విధముల నసత్యములనియుఁ ద్రికరణశుద్ధిగ నమ్మియుండుఁడు. అట్టి యసత్యచరిత్రవిషయముల వ్యాప్తియే మన వైదికమతధర్మమును గ్రుంగద్రొక్కినది. కాఁబట్టి స్వమతాభిలాషు లందఱికిని ముఖ్యకర్తవ్య మట్టి హిందూదేశచరిత్రల నరికట్టుటయే సుండీ. దానికి మార్గ మట్టి దుర్గ్రంథములను మనబాలురకుఁ జేఁజిక్కనీయకుండుటమాత్రమే. ఆపనిజరుగువఱకును వైదికమతస్థితి యిట్లుండవలసినదే.

ప్రకటన.

శ్రీ కల్యాణానందభారతీస్వామివారనే యొకయతులు శ్రీ జగద్గురు పుష్పగిరి స్వామివారినిన్ని వారిసంస్థాన విద్వాంసుల........మున్న దూషించుచు రక్తాక్షి సం॥ భాద్రపద శుద్ధ ద్వితీయలు వ్రాసిప్రకటించిన బహిష్కార పత్రికయను నొక కాగితమును నేను చూచినాను, చాలా ఆశ్చర్య పడుచున్నాను. 6–9–1915 సంవత్సరములో రాజమండ్రీ సబ్ కోర్టు తీర్పుప్రకారము శ్రీ బోధానంద భారతి స్వామివారికే పీఠాధికారము నశించిపోయి యుండగా వారిశిష్యుల మనిన్ని వారు దస్తావేజుద్వారా పీఠాధికార మిచ్చినారనిన్ని చెప్పు శ్రీ కల్యాణానంద భారతీస్వామివారికి బహిష్కారము చేయుటకు గాని ఆపత్రికలను ప్రచురించుటకు గాని అధికార మేమియున్నదో నేనూహించ జాలకున్నాను.

లోకప్రసిద్ధ.....పండితుల దూషించుటయు సుప్రసిద్ధపీఠాధిపతులదూషించుటయు యేదో విధముగ గౌరవమని వారు తలంచినను శ్రీ స్వామివారు ఆశ్రమమాత్రముచే తమయందుండు గౌరవమును కూడా కోల్పోవుచున్నారని వారి యసభ్య దూషణముల వల్ల మాకందరకు విదితమగుచున్నది. గాన యేవిధమైన యధికారము లేని శ్రీకల్యాణానంద భారతీ.స్వామివారు విద్వద్వర దూషణమును మహా పీఠదూషణమును పరమ దోషమని తెలుసుకొని లోకమందు తమయందుండు ఆశ్రమమాత్ర గౌరవమును రక్షించుకొనియెదరుగాక యని కోరుచున్నాను.

బెజవాడ.   కవుతా సూర్యనారాయణరావు.

దాసశబ్దార్థ చంద్రికా విమర్శన పరిశోధన ఖండన ముండనము.

(గత సంచిక తరువాయి)

"ఏలయనినచో బ్రాహ్మణేతరులలో సుప్రసిద్ధులగు కమ్మవారు, కాపువారు రెడ్డివారు, వెలమవారు, ఈ మొదలగువారి గృహములలో జరుగునట్టి శుభాశుభ కర్మలయందును, వెండియు, గొల్ల, కుమ్మరి, పల్లి, బోగము మంగల చాకలి, ఉప్పర, ముత్తరాసు, బోయ, దొమ్మర, జక్కుల, పాముల, యెరుకుల, యానాదుల, లంబాడి, కాటివాడల, ఈ మొదలగు వారి గృహములలో జరుగునట్టి శుభాశుభకర్మలయందును, ఇట్లు వచించిన సర్వత్రను సర్వసామాన్యముగ నీదాసశబ్దమును బ్రయోగించి కర్మలొనర్చు నప్పుడు దాసుడనియే జెప్పుటకలిగి యున్నది. ఇట్లు సర్వసామాన్యముగ జెప్పిన పక్షమునకు "శతానాంమధ్యేపంచాశత్తు" ను న్యాయమునుబట్టి దాసుడను నప్పుడు లంజకొడుకని యర్థమును జెప్పుటకు దోషమేమికలదు.

ఇది యనుచితవ్రాత. యేమన్నను మన జి. యస్. బి. గారి వ్రాత వైఖరిని బట్టియే బైశూద్రులెల్లరు క్షత్రియులేయగుచున్నారు. గనుడు.

గొల్లవారు:—గొల్లవారు క్షత్రియులు 'గొల్ల' శబ్దము 'గోపాల' శబ్దము నుండి బుట్టినది. గొల్లలగు శ్రీకృష్ణాదులు క్షత్రియులు కారా? క్షత్రియులని మన జి. యస్. బి. గారంగీకరించిన పాండవాదులకు ముఖ్యబంధువులు కారా? వీరి ముఖ్యవ్యాపారము గోపాలనము. "గో" అనగా "భూమి" దానిని పాలించువారు గోపాలురు. నిక్కముగు క్షాత్రధర్మము నవలంబించి భూపరిపాలనముచేయుచున్న బరోడా గాయక్వారు ప్రభువులీగొల్లలుకారా? అతః గొల్లలు కూర్మ కులావతంసులగు క్షత్రియులే.

కుమ్మరవారు:— వీరే నిజమైన కూర్మకులావతంసులు. "కూర్మ" శబ్దమునుండి యే 'కుమ్మర' శబ్దము పుట్టినది. కూర్మశబ్దమునుండి కమ్మశబ్దము పుట్టినదని శబ్దశాస్త్రజ్ఞత కలవారెవరును చెప్ప సాహసింపబోరు. 'ధర్మ' = 'దమ్మ' యయినట్లే 'కర్మ' శబ్దము కమ్మయగును 'కూర్మ' శబ్దము 'కొమ్మ' 'కొమ్మర' 'కుమ్మ', 'కుమ్మర' యగునుగాని 'కమ్మ' కానేరదు. ఈ కూర్మ శబ్దవాచ్యులైనకుమ్మరవారు వృత్తిచే చక్రధారులై యున్నారు. చక్రధారులు భూపతులనియు క్షత్రియులనియు మన, జి. యస్. బి. గారు వ్రాసియేయున్నారు. అదిగాక వీరు కుంభి శబ్దవాచ్యులై కూడనున్నారు. కుంభముకలవాడు 'కుంభి' అనగా కుమ్మరకులజుడు. మన జి. యస్. బి. గారు కుంభిశబ్దవాచ్యులు. కూర్మకులావతంసులగు క్షత్రియులని తమజయార్థప్రకాశిక 3 వ సంపుటము 74 వ పుటలో విస్పష్టముగ వ్రాసియున్నారు. ఈ బ్రహ్మాండభాండమును ప్రచండప్రభావముతో పరిపాలించి తనపాలనము మొదలుకొని యొకశకమేర్పడునట్లు జేసిన శాలివాహనుడీకుమ్మర కులజుడేకదా? సమస్తరాజచిహ్న పరిశోభితులై దిక్కులు కీర్తి పిక్కటిల్ల బ్రస్తుతకాలమునంగూడ స్వతంత్రరాజులై విరాజిల్లుచున్న మైసూరు ప్రభువులీ కులజులే

కదా ? ఇట్టి యుత్తమకులముంగూర్చి యసంగత ప్రసంగము గావించిన మన జి. యస్. బి. గారి ముగ్ధత్వము నేమనవలయును. సర్వవిధముల కుమ్మరవారు కూర్మ కులావతంసులగు సూర్యవంశపు క్షత్రియులై యున్నారు.

పల్లెవారు :— పల్లెవారగ్నికుల క్షత్రియులు. ఈ యంశమును 'వహ్నికుల విశేషము' లోనగు గ్రంథరాజములు నొక్కి వక్కాణించుచున్నవి. ధృతరాష్ట్రుని పితామహియగు సత్యవతి దాశరాజు కూతురు కాదా ? ఓడనడపినది కాదా ? అతః పల్లి వారు క్షత్రియులే.. ఈ కులజులే పేట మహాసభలు గావించి తాము క్షత్రియులమని సప్రమాణముగా ఋజువుచేసికొనుచున్న సంగతి లోకవిదితమే. ప్రస్తుత లోకవ్యవహారాంధులగుటచే జి. యస్. బి. గారు వీరింగూర్చి గుడ్డివ్రాతలు వ్రాసిరి.

మంగలవారు :— వీరును క్షత్రియులే. కావుననే మేము శస్త్రధరులమై యున్నామని వీరు నుడువుచున్నారు. వీరి చేతిలోని కత్తి వీరి శస్త్రజీవనత్వమును వేనోళ్ళచాటుచున్నది. వీరాదిని మంగోలియా దేశపు ప్రభువులగుటచే వీరికి మంగలివారని పేరువచ్చినది. భూచక్ర మవక్రపరాక్రమముతో దోర్విక్రమము మీఱ బరిపాలించి విదేశములందుగూడఁ బ్రఖ్యాతివహించిన చంద్రగుప్తాది మౌర్యశ్రీ కులజాతులగు ప్రభువులే. దోర్వీర్యముమీఱ శౌర్య ధైర్యగాంభీర్యాదులతో శత్రువిజయం బొనరించి సమస్త రాజచిహ్నములం ధరించి భూచక్రపాలన మొనరించిన చంద్రగుప్తాదులగు మంగలివారిని నీచకులు లనుగా నెంచబోవుట బుద్ధిమాంద్యమును ప్రకటింపకుండు టెట్లు ? మంగలివారు క్షత్రియులు గాకుండు టెట్లు ? కాంపిల్యదేశస్థులు కాపువారైనప్పుడు మంగోలియా దేశస్థులు మంగలివారని జి. యస్. బి. గారును వారి శిష్యులును గ్రహించుకొననగు.

చాకలివారు :— వీరును కూర్మకులావతంసులే. దుర్యోధనుని మేనమామ యగు శకుని సంతతివారు లోకములో 'నల' లొకదానికొకటి మారుట కలదు. తెలుగు=తెనుగు ; ములుగోరింట =మునుగోరింట మున్నగునవి యుదాహరణములు. ఈ విధముగ 'శకుని' శబ్దమునకు 'సకలి' శబ్దమై క్రమముగ చాకలిగ మాఱినది. శకుని సంతతివారే శకవంశమువారు. చాకలివారు శకరాజులే.

జక్కులవారు :— వీరును క్షత్రియులే. జక్కులను శబ్దము యక్షశబ్దమునుండి పుట్టినదని శబ్దశాస్త్రము చెప్పుచున్నది. అంతియకాక యాంగ్లదేశమునకు జని బారిస్టరు పరీక్షనిచ్చి వచ్చిన సుప్రసిద్ధన్యాయవాదులు మహాకవి శిరోమణులు నగు శ్రీత్రిపురనేని రామస్వామి చౌదరిగారు కూడ తమ 'శంబుకవధ' యనునాటకము యొక్క పీఠిక లోనీజక్కులు యక్షులేయని వ్రాసియున్నారు. ఉత్తరదిక్కును పరిపాలించుట కుబేరుడీ జక్కుల కులములోనివాఁడే. జక్కులరొకిమీఁడని యీతనిని పిలుతురు. అతః జక్కులవారు కూర్మకులావతంసులగు క్షత్రియులే.

లంబాడీవారు:— వీరును కూర్మ కులావతంసులగు క్షత్రియులే. ఐరోపాఖండములోని ఇటలీదేశమునగల "లంబార్డి" నుండి వచ్చిన క్షత్రియులు. ఇతరదేశమునుండి యీదేశమునకువచ్చినవారెల్లరును క్షత్రియులేయని గ్రంథములు జెప్పుచున్నవి.

బోయవారు:—బోయరులే బోయవారలు. వీరుఅగ్నికులఖండములో పరిపాలనము కలిగియున్నారు. అతః బోయలు సూర్యకులావతంసులగు క్షత్రియులే. 'భోగి' యను పాణినీయసూత్రముంబట్టి 'బోయుక్' శబ్దము రేఫములోపింపగా "బోయ" యయినది.

దొమ్మరవారు:— వీరును ప్రచ్ఛన్న రాజకులులే. దొరశబ్దము దొమ్మర శబ్దము నుండియే పుట్టినది. దొమ్మరశబ్దములో నాద్యంతాక్షరములనుబట్టిదొరశబ్దమయినది. భాషలలో నీవిధముగా నైన శబ్దములనేకములుగలవు. ఉ॥ అమొదలుహ వరకు గలవి అహ మగుచున్నవి. స్వామినీ శబ్దమునుండి సామినీ శబ్దము పుట్టి దాని మాద్యంతాక్షరములు తీసికొనగా సాని యయినది. దొమ్మరస్త్రీని దొమ్మరసాని యనుట లోకములో కలదు కదా—ఈసానిశబ్దము స్వామినీ శబ్దభవ మనియు అనఘపురాలు (అనగా ప్రభ్వి) యని యర్థమిచ్చునది యనియు శబ్దశాస్త్రజ్ఞులు చెప్పుచున్నారు కావున దొమ్మరవారు సూర్యకులావతంసులగు ప్రభువులే. వారివిద్యలు రాజులు ముఖ్యముగా నేర్చుకొను వ్యాయామవిద్యలు విలువిద్యలునై యున్నవి. కాలవశమున సూర్యక్షత్రియులు హీనస్థితిలోనికివచ్చుటచే ప్రజాపరిపాలనమునకై వినియోగించుచున్నారు. అతః దొమ్మరవారువర్మలే.

యానాదివారు:— వీరును సూర్యక్షత్రియులే కావుననే వీరికి యానాదియని పేరువచ్చినది యానములనగా చతురంగయానములు దండయాత్రలు లోనుగాగలవి కలవారు కాగా యానాదులు యానాది (ఏనాటి కాక) శబ్దవాచ్యులగుచున్నవారందు నెడల వారు క్షత్రియులుగాక మఱొక్కరు కానేరరు.

ఉప్పరవారు:—వీరును సూర్యక్షత్రియులే ఉప్పరించువారు కాగా ఉప్పరివారు ఉప్పర వారైరి. ఉప్పరించుటయనగా యుద్ధముచేయుట. సుడిమడి మెడమలంచియు నలంచియు: బిక్కల ముక్కలంబును జప్పరించియు నుప్పరించియు అని హరివంశము 6 ఆ-అతః ఉప్పరవారు సూర్యకులక్షత్రియులే. శతేషుపంచాశత్ అను న్యాయముచే శూద్రులలోని వారుగా జి॥ యస్॥ బి॥ గారు పరిగణించిన యితరశాఖల వారును క్షత్రియులే.

ఈకథమున హీనజాతులవారని మన జి యస్॥ బి॥ గారనుకొనుచున్న గొల్ల కుమ్మర, పంగలి మొదలగువారు దేశాధిపతులయి మహారాజచిహ్నములు కలిగి ప్రజాపరిపాలనమొనరించిన క్షత్రియులైయున్నారు. అతః కాపువారు, రెడ్డివారు, వెలమవారు లోనగువారెట్టిక్షత్రియులో శూద్రులగువారెల్లరు నట్టిక్షత్రియులే. ఇట్టియుత్తమకులజులగు క్షత్రియవీరుల భోగమువాండ్రులోనగు నీచజాతులతో కలిపి వారిజాతిని నిందించుట కడుహేయమని జి. యస్. ఓ. గారును ఆగాలిసోకి శివాలాడుచున్న మావారును గ్రహించుకొందురుగాక. న్యాయముచే శూద్రజాతి సామాన్యమయినదికాదు. విదుర, ధర్మవ్యాధాది ధర్మజ్ఞశీకులమునబుట్టిరి. జి. యస్. ఓ. గారి వ్రాంతనుబట్టియే జానశ్రుతిలోనగు నధ్యాత్మవిద్యానిపుణులీకులమున బుట్టిరి. అంగదేశరాజగు రాధేయాది మహావీరులీకులమునలంకరించిరి. జానశ్రుతిలోనుగాగల మహాప్రభువులీకుల మండనము గావించిరి. ఇట్టికులమున బుట్టినవారమని చెప్పుకొనుటకు కాపులు జంకవలసినపనిలేదు. మాపెద్దలెల్లరు శూద్రులమనియే జెప్పుకొనిరి. మనకితర స్వాతంత్ర్యములేమియు లేకున్నను కులమర్యాదలమీరి యిచ్చవచ్చిన కులమువారమని చెప్పుకొనుటకు సర్వస్వాతంత్ర్యములు లభించుచున్న యీకలిదినములలో మనము క్షత్రియుల మను

కొనుట కేవిధమగు నభ్యంతరము లేదు కొనవచ్చునని కొనవచ్చును. కాని చక్రధారులమై శోభించుచున్న మనకు దుదకు జి. యస్. బి. గాలిసోకి యెట్టిపిచ్చికార్యములను జేయించుచున్నదో జూడుడీ. మహాప్రభువులగు మనవారింకు దురుత్క్షత్రియవీరులు తీర్థములలో నీరుకాసులు పట్టుచున్నారు. ఇదియా మన క్షత్రియత్వము? ఇదియా మన వీరత్వము, ఇదియా మన శూరత్వము? చాలు-చాలు-నీరు కాసులబట్టు క్షత్రియులమగుటకంటె ఉన్న మట్టునకు గంజియయిన ద్రాగి యాత్మగౌరవముతో గూడిన ధర్మప్రవర్తనము కలిగియుండు శూద్రులనిపించుకొనుటయే మేలని మావారు గ్రహించుకొందురు గాక. శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్ స్వనుష్ఠితాత్ అని భగవానుడగు శ్రీకృష్ణుడు చెప్పియున్నాడు. అజ్ఞప్రేరితులయి మావిద్యార్థి సోదరులు నన్ను వెక్కిరించబోయి వెలకిలబడినందులకు నాకుచాలజాలియగుచున్నది. (స శే ష ము)

వెల్లటూరు పెదపులివర్రు గ్రామాదుల,సంఘసభ.

రక్తాక్షి నామసంవత్సర ఆషాఢ శు ౧౧ స్థిరవారము అన 1924 సంవత్సరం ది 12 జులై తారీఖున గుంటూరు జిల్లా రేపల్లె తాలూకా (1) వెల్లటూరు (2) పెదపులివర్రు గ్రామాదుల ఆశేషసభవారు పెదపులివర్రు గ్రామంలో జరిపిన సభలో చేసినతీర్మానము.

ఈక్రింద నమోదుచేసిన శ్రీముఖమును చదవడమయినది.

(1) శ్రీకళ్యానంద భారతీమాంతాచార్యస్వాములవారు రక్తాక్షి సంవత్సర ఆషాఢ శు ౭ సౌమ్యవారం (9-7-1924) తేదీన నే శ్రీ (12/8) యత్తో వెల్లటూరు గ్రామ సభవారిపేర పంపిన "జగద్గురు" ప్రతిజ్ఞ అను శ్రీముఖపత్రిక.

శ్రీకళ్యాణానంద భారతీమాంతాచార్య స్వాములవారు గుంటూరు జిల్లాలో యితర గ్రామాదులకు పంపిన (1) ది23-12-23 తేదీగల సామ్రాజ్య పట్టాభిషేకమహోత్సవ ప్రకాశిక (2) ది 6-2-24, 6-4-24 తేదీలను పంపిన మహాశ్రీముఖములకు యీదిగువ నమోదుచేసిన గ్రామాదులవారు జవాబుగా పంపిన విజ్ఞాపనలు, పత్రికలున్నూ చదవటమయినది.

i మంగళగిరి గ్రామంలో రుధిరోద్గారి సంవత్సర ఫాల్గుణ శు ౧౫ శుక్రవారం ది 21-3-1924 తేదీన ముగ్గురు స్వాములవారల ఆధిపత్యముక్రింద జరిగిన సభలో చేయబడిన తీర్మానము.

ii రుధిరోద్గారిసంవత్సర ఫాల్గుణ బ ౧౧ యిందువారం ది. 31-3-24 తేదీన శ్రీకగ్లపాలెం సూర్యనారాయణశాస్త్రి గారివలన ప్రచురింపబడిన స్మార్త గురుపీఠాందోళనము.

iii రక్తాక్షిసంవత్సర చైత్ర శు ౭ శుక్రవారం 11-4-1924 తేదీన బాపట్ల తాలూకా మర్రిపూడి గ్రామవాస్తవ్యులు సభలోతీర్మానించుకొని పంపిన విజ్ఞాపన.

iv రక్తాక్షిసంవత్సర చైత్ర బ 3 జయవారం ది 22-4-24 తేదీన బాపట్ల గ్రామవాస్తవ్యులు సభలో స్మార్తగురుపీఠ చర్యలనుగురించి చేసిన తీర్మానము.

v రక్తాక్షిసంవత్సర చైత్ర బ 3 మంగళవారం ది 22-4-24 తేదీన ముట్లూరు గ్రామవాస్తవ్యులు సభలో తీర్మానించి పంపినవిజ్ఞాపన.

vi రక్తాక్షిసంవత్సర చైత్ర బ ౧3 గురువారం ది 1-5-24 తేదీన నర్సారావుపేట వాస్తవ్యులు శ్రీశంకరమంచి లక్ష్మీనారాయణశాస్త్రి శ్రీమేళ్ళచెర్వు ఆంజనేయులుగార్లు పంపినవిజ్ఞాపన.

vii రక్తాక్షిసంవత్సర వైశాఖ శు ౧ భానువారం ది 4-5-24 తేదీని శ్రీగొల్లపూడి లక్ష్మణశాస్త్రి సోమయాజిగారిచే ప్రచురింపబడిన అభినవవిరూపాక్ష పీఠవృత్తాంతము.

viii రక్తాక్షిసంవత్సర వైశాఖ బ ౧౪ ఆదివారం ది 1-6-24 గుంటూరు పురమందు అశేష సభవారు తీర్మానించి పంపిన విజ్ఞాపన.

(1) శ్రీకళ్యాణానంద భారతీమహంతాచార్య స్వాములవారు ది 23-12-23 తేదీన ప్రచురించిన సామ్రాజ్యపట్టాభిషేకమహోత్సవ ప్రకాశిక, ది 6-2-24, 6-4-24 తేదీలుగల మహాశ్రీముఖములుకూడా చదవడమయినది.

స భా తీ ర్మా న ము.

పయిన జదివిన విజ్ఞాపనాపత్రముల వల్లనూ, వినికిడివల్లనూ, అనుభవసిద్ధముగానూ, శ్రీకళ్యాణానంద భారతీమహంతాచార్య స్వాములవారు తమదనే పీఠము ప్రాచీనమయిన పీఠము కాదనియు, వెల్లటూరు, పెదపులివర్రు గ్రామాదుల వాస్తవ్యులు తమసోదర గ్రామవాస్తవ్యులతోపాటు, తమపీఠమును జగద్గురు పీఠముగా అంగీకరించలేదనియు యీ గ్రామాదులకు గడచిన రక్తాక్షి సంవత్సరములో శ్రీపుష్పగిరి పీఠాధీశ్వరులే వచ్చియున్నారని అనేకమంది పెద్దలవలన ధృవపరుప బడినదనియు, వారే మాదేశమునకు జగద్గురుస్వాములనియు, మాపూర్వులు కూడా శ్రీపుష్పగిరి పీఠాధీశ్వరులకే శిష్యులని వినియున్నారమనియు, మతాచారధర్మముల విషయమయి మమ్ములను శాసించు అధికారము వారికి మాత్రమే కలదనియు, తీర్మానించడమయినది. మరిన్ని 1. మంగళగిరి 2. మర్రిపూడి 3. బాపట్ల 4. ముట్లూరు 5. నర్సారావుపేట 6. గుంటూరు మొదలుగాగల గ్రామాదులలో మా సోదరుల అభిప్రాయముతో మేమున్నూ యేకీభవించినామనికూడా తీర్మానించడమయినది.

2. మా గురుస్వాములగు శ్రీపుష్పగిరి పీఠాధీశ్వరులను, తమ గౌరవరక్షణార్థమునకయినను దుర్భాషలాడకుండుటకు యత్నింతురని శ్రీకళ్యాణానంద భారతీమహంతాచార్య స్వాములవారిని వందనపూర్వకముగా వేడుకొనుచున్నాము.

3. యిందుల నకళ్లు 1. శ్రీపుష్పగిరి పీఠాధీశ్వరులకున్నూ 2. శ్రీకళ్యాణానంద భారతీమహంతాచార్య స్వాములవారికిన్ని 3. యింకా కొన్ని చుట్టుప్రక్కల గ్రామములకున్నూ, పంపుటకు తీర్మానించడమయినది.

కవుతా సుబ్బారాయుడు వగైరా పెదపులివర్రు గ్రామసభవారు. 32.

తంగిరాల భావయ్య వగైరా వెల్లటూరు గ్రామసభవారు. 54.

భారతీయ ప్రబోధము.

ఉ॥ అంబరవాహినీగతిఁ జిదంబరశాస్త్రి రచించె దీని భా
వంబు గ్రహించి పండితులుఁ బామరులున్ దలలూఁచునట్లు ధ
ర్మంబుల చేతి కూఁత యిది, ముందటివారికి గొంతుకోఁత, స
త్యంబున కాదిమాత, దురహంతకు నిప్పులపోఁత యీశ్వరా!

గద్య.

ఇది శ్రీ భారద్వాజసగోత్రాపస్తంబసూత్ర
యజుశ్శాఖాపాత్ర సీతారామపుత్ర
కనకాంబాగర్భశుక్తిముక్తాఫల
పరమేశ్వరప్రసాదసము
పలబ్ధసుకవితాసామ్రాజ్య
కావ్యకలానిధి
చిదంబరప్రణీత
భారతీయప్రబోధము.



తప్పొప్పులపట్టిక

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
4	5	జేసెకోడి	జేసెశికోడి
6	4	దేశియ	దేశీయ
7	11	విచ్చిత్తి	విచ్ఛిత్తి
21	12	పెటుఁడీ	పెట్టుఁడీ
	14	బడునట్టు	బడునట్టి
22	15	శ్రీమంతో	శ్రీమతో
23	7	ద్వేదము	ర్వేదము
28	14	భాతీయ	భారతీయ
	19	త్వష్ణా	తృష్ణా

అర్చితాశ్చైవ హృష్టాశ్చ భవతా సర్వథా వయం యత్త్విదం భవతా కించిత్ ప్రీత్యా సమభికల్పితం సర్వాం త దనుజానామి నహివర్తే ప్రతి గ్రహే, కుశచీనాజినధరం ఫలమూలాశనంచ మాం విద్ధి ప్రణిహితం ధర్మే తాపసం వనగోచరం" అని యున్నది. గుహుఁడు చతుర్విధము లగు భక్ష్యాదులను దెచ్చి వీని స్వీకరింపుమని శ్రీరాముని ప్రార్థింపఁగా ఫలమూలాశనుఁడనై వనవాసవ్రతము చేయువాఁడనుగనుక వీనిని స్వీకరించననిచెప్పెను. గుహుఁడు చండాలుఁడేయయినయెడల నీవు పాకానర్హుఁడవుగనుక నీయన్నము భుజింప వలనుపడదనియే ప్రత్యుత్తర మీయవలయును గదా? సర్వాం తదనుజానామి 'అన్నిటిని నే నంగీకరిం చుచున్నాను' అని యనుట యెటులఘటించును? రామాయణము బాల కాండములోఁ జండాలాన్న మభోజ్యముగాఁ జెప్పి యయోధ్యాకాండ మునఁ జండాలాన్నము భోజ్యముగాఁ జెప్పినదని సమన్వయముచేయుట యెంతన్యాయముగానుండునో పాఠకులే గ్రహింపవలయును.

మను॥ అ 10 శ్లో 34 నిషాదో మార్గవం సూతే దాసం నౌకర్మ జీవనం కైవర్తమితి యం ప్రాహురార్యావర్తనివాసినః॥ నిషాదపుత్రునకు నౌకావ్యాపారము జీవనముగాఁ జెప్పఁబడినది. ఆకాలమున వృత్తిసంకరత లేనందున గుహుఁడు శూద్రస్త్రీయందు బ్రాహ్మణునకుఁ బుట్టినవాని వంశమువాఁడనుటకుసంశయములేదు. తే తథోక్త్వాసముత్థాయ త్వరితా రాజశాసనాత్। పంచనావాం శతాన్యాశు సమానిన్యు స్సమంతతః। గుహుని యాజ్ఞావశమున నయిదునూర్లనావల నతనిభృత్యులు తెచ్చిరని చెప్పఁబడినది. నౌకావ్యాపారములేకయే యిన్ని నావలుండుట సంభవించదు. భరతవర్షమునఁ జండాలురు రేవుపడవలను నడుపుట యెక్కడనులేదు. చండాలుఁడు బహిర్గ్రామప్రతిశ్రయుఁడు గనుకఁ బూర్వకాలమునం దుండెనని యూహించుటకు వీలులేదు. నిషాదస్థప త్యధికరణములోని "లింగాచ్చ"యను గుణసూత్రములోని "కూటం

దక్షిణా" యను వాక్యము నిషాదుఁడు చండాలుఁడను నర్థమునకు సహాయము చేయునని వీరు చెప్పిరి.

ఇది సరికాదు. "మాయానిశ్చలయంత్రేషు కైతవానృతరాశిషు అయోఘనే శైలశృంగే సీరాంగే కూటమస్త్రియాం" మని యమర కోశము కలదు. మృగాదులహింసించెడి యురులు వలలు కూటశబ్దార్థము. ఇవియే యంత్రశబ్దముచేఁ జెప్పఁబడియె. ఇది నిషాదుని ధనము. ఇది దక్షిణ కావచ్చును; గనుక నిదియు మా కనుకూలమే. నిషాద శబ్దము పంచమునకు వాచకము కాదని మా వాదము కాదు. రౌద్రేష్ట్యధికారియగు నిషాదుఁడు చండాలుఁడు కాఁడు. చండాలుఁడు సర్వధర్మ బహిష్కృతుఁడు. ఈవాదమున కెన్నటికిని భంగము లేదు. చండాలురకుఁ బంచములనుపేరీ శతాబ్దములో వాడఁబడుచున్నదిగాని పూర్వగ్రంథములలోఁ గనుపించ లేదు. ఇట్టిదానినిబట్టి యయిదవవారు స్వతంత్రజాతియే యని వాదించుట యుక్తము కాదు. శ్రుతులలో నిపంచయేమిర ఇత్యాది స్థలములలోఁ బంచత్వసంఖ్యాపూరణము నిషాదునిగాని రథకారునిగాని గ్రహించి శాస్త్రాంతరవిరోధము లేకుండ సమన్వయము చేయవచ్చును. సంకీర్ణత్వముచే సంకీర్ణ నయిదవవానిగా గ్రహించినను దప్పేమియు లేదు. సంకీర్ణులలోనను నుత్తమాధమవృత్తులగు నవాంతరజాతు లెన్నియో యుండవచ్చును. సంకీర్ణులలో నధమాధముని జండాలుఁడనుటకు సంశయము లేదు. శూద్రత్వానాక్రాంత చండాలుని బంచత్వసంఖ్యాపూరకునిగా వీరిమతమునను దేఁజాలరు. శూద్రత్వాది వర్ణచతుష్టయాక్రాంతుఁడగు నిషాదునిగాని రథకారునిగాని గ్రహించి పంచత్వసంఖ్యాపూరణము చేయుటయే వీరి వాదముకంటె యుక్తము గనుకనే భాష్యకారు లటులనే చేసిరి. సకల ప్రమాణవిరుద్ధముగాఁ జండాలురను స్వతంత్రజాతిగా గ్రహించుట యపసిద్ధాంతము.

విదురుఁడు బ్రాహ్మణునివలన శూద్రస్త్రీయందు జన్మించినందున ననులోమసంకరుఁడు. శూద్రులకంటె నుత్తముఁడు. అతఁడు శూద్రవృత్తియగు ద్విజశుశ్రూషను జేసి కృతార్థుఁడాయెను. ధృతరాష్ట్రుఁడు ద్విజుఁడు. అతఁడుచెప్పిన మంత్రిత్వముచేయుటయే యతని శుశ్రూషయగును. "శూద్రస్తు వృత్తి మాకాంక్షన్ క్షత్ర మారాధయే ద్యది, ధనినంవా ప్యుపారాధ్య వైశ్యం శూద్రో జిజీవిషే" త్తను మనుస్మృతి వచనముకలదు. ఇదిగాక విదురుఁడు యమధర్మరాజాంశసంభూతుఁడు. ఆయన చారిత్రము లోకసాధారణమైయుండక పోయినను వింతయేమియులేదు. "నదేవచరితం చరే" త్తని స్మృతికలదు.

ఇఁక బృహదారణ్యకవిచారము.

బృహదారణ్యమున నంత్యజులతో దర్శనసంభాషణాదిసంసర్గము చేయరాదని చెప్పియున్నదని నేను శ్రుతిని భాష్యమును నుదాహరించి చెప్పితిని. దీనికి శ్రీశాస్త్రులుగారు 'బృహదారణ్యమున నీయర్థముండిన యెడల వారివాదమున కనుకూలముగా నుండును. బృహదారణ్యమున నట్టియర్థములేదు. అది ప్రాణోపాసనా ప్రకరణము. మారీచాది రాక్షసుల నివాసస్థానమునకు వెళ్లఁగూడదని దానియర్థము కాని పంచములు నివసించు ప్రదేశములకు వెళ్లఁగూడదని దాని యర్థము కా'దని చెప్పిరి. మొదలు శ్రుతిని దద్భాష్యమును వ్రాయుదును. శ్రు॥ సావా ఏషా దేవ తైతాసాం దేవతానాం పాప్మానం మృత్యు మపహత్య, యత్రాసాం దిశామంత స్తద్గమయాంచకార, తదాసాం పాప్మనో విన్యదధాత్, తస్మా న్నజన మియా న్నాంతమియా న్నే త్పాప్మాన మన్వవాయానీతి॥ సావా ఏషాదేవతా ఆయీప్రాణదేవత ఏతాసాందేవతానాం ఈవాగాదిదేవతలయొక్క పాప్మానం మృత్యుం చెడుపనులు మొదలగునసురవేధచేఁగలిగిన పాపమును అపహత్య పోఁగొట్టి యత్ర యెచట ఆసాందిశాం ఈదిక్కులకు అంతః అంతమో తత్ ఆచోటును గమ

యాంచకార పొందించెను తత్ అచ్ఛట ఆసాం ఈవాగాదులయొక్క పాప్మనః ఈపాపములను విన్యదధాత్ ఉంచెను. తస్మాత్ ఆకారణమువలన జనం అచ్ఛటిజనుని నేయాత్ పొందఁగూడదు. అంతం వారి నివాసస్థానమగు దిగంతమును నేయాత్ పొందఁగూడదు. మృత్యుం పాప్మానం మృత్యుస్వరూపమగు పాపమును అన్వవాయానీతి పొందుదునని నేత్ భయపడవలసినది. ప్రాణవాయువు సకలేంద్రియములకు నాయాయకార్యములవలన ఘటించిన పాపమును వానినుండి తొలఁగించి దిక్కులయొక్క చివరను బొందించెను. కనుక దిక్కులయొక్క యంతమును గాని దిగంతములందుండెడి జనులనుగాని దర్శనసంభాషణాదులతోఁ గలసికొనరాదు. కలసికొనినయెడలఁ బాపము ఘటించునని భయపడవలసినది యని దీని భావము. ప్రాణవాయువు సకలేంద్రియముల పాపము నెడబాపినది గనుకఁ బ్రశస్తమైనదనియు దానినుపాసన చేయవలయుననియు ముఖ్యతాత్పర్యము. ప్రాణవాయువుచే నింద్రియములవలన విడఁగొట్టఁబడిన పాపములు దిగంతములం దుంచఁబడినవి గనుక నట్టిదిగంతములను దిగంతములలోని జనులను బొందినయెడలఁ బాపము ఘటించునుగాన నట్టి యంత్యజులతో దర్శనసంభాషణాదికము చేయఁగూడదని ప్రాసంగికవిధియం దవాంతరతాత్పర్యము. ఇది ప్రాణవిద్యాప్రకరణమయినను నంత్యజసంసర్గనిషేధకమనుట శాస్త్రవిరుద్ధము కాదు. ఉపస్తిబ్రాహ్మణమందుఁ బ్రస్తావోపాసనా ప్రసంగమున నభక్ష్యభక్షణ మాపత్కాలమునందుఁదప్ప మఱియెకప్పుడు చేయరాదని చెప్పఁబడియున్నది. దీనిని "సర్వాన్నానుమతిశ్చ ప్రాణాత్యయే తద్దర్శనా" త్తని వ్యాస సూత్రము తెలియఁజేయుచున్నది. అటులనే ప్రాణవిద్యాప్రకరణమున నంత్యజసంసర్గము నిషేధింపఁబడినది.

ఇక్కడ శ్రీశంకరభాష్యము "నను నాస్తి దిశామంతః కథమంతం గమిష్యతీతి ఉచ్యతే. శ్రౌతవిజ్ఞానవజ్జనావధినిమిత్తకల్పి

తత్ప్ర[illegible]ద్వారోధిజనాధ్యుషితఏవ దేశో దిశామంతః. దేశాంతో ఽరణ్యా[illegible]యాద్వది త్యదోషః" దిక్కుల కంతము లేదుగదా వాగాదుల పాపమును బ్రాణదేవత దిగంతములఁ బొందించెనని యెటులఁజెప్పనగు నంటిరేని యిందుకు సమాధానము చెప్పఁబడుచున్నది. వైదికవిజ్ఞానముగల జనులు నివసించుదేశము, నట్టి జనులను నిమిత్తము చేసికొని దిగ్విభాగము కల్పింపఁబడినది; గాన దోషములేదు. తత్ తత్రిగమయిత్వా ఆసాందేవతానాం పాప్మన ఇతి ద్వితీయాబహువచనం. విన్యదధాత్ ద్వివిధాన్యగ్భవేనాధాత్ స్థాపితవత్ ప్రాణదేవతా. ప్రాణాత్మాభిమానశూన్యేష్వంత్యజనేష్వితి సామర్థ్యాత్ ఇంద్రియసంసర్గజో హి స ఇతి ప్రాణాశ్రియతా అవగమ్యతే తస్మాత్త మంత్యంజనం నేయాత్ నగచ్ఛేత్ దర్శనసంభాషణాదిభిర్నసంసృజేత్. తత్సంసర్గే పాప్మనాసంసర్గః కృతస్స్యాత్ పాప్మాశ్రయో హి సః. తజ్జననివాసం చాంతం దిగంతశబ్దవాచ్యం నేయాత్ జనశూన్యమపి జనమపి తద్దేశవియుక్తమిత్యభిప్రాయః. నేదితి పరిభయార్థే నిపాతః. ఇత్థం జనసంసర్గే పాప్మానం మృత్యుం అన్వవాయానీతి అనుగచ్ఛేయమిత్యేవం భీతో జన మంతం నేయాదితి పూర్వేణసంబంధః.

ఇక్కడ శ్రుతిలో "న జనమియా న్నాంతమియా"త్తని యున్నందువలనను భాష్యమున "తస్మాత్త మంత్యంజనం నేయా"త్తని యుండుటవలనను జండాలురనియుఁ బంచములనియు వాడఁబడు చండాలురగు దాత్యులు నంత్యజులు నని సర్వదేశప్రసిద్ధి యుండుటంజేసియుఁ జండాలుర దర్శనసంభాషణాది సంసర్గమును పాపభీరువులు మానవలసినదని బృహదారణ్యకమునఁ బ్రాసంగికముగాఁ జెప్పఁబడినది. తద్వారోధిజనాధ్యుషిత యనఁగా వారితోఁ గలహించువారు నివసించెడిదని యర్థము కాదు వారితోఁ గలహించెడి మారీచాదులవంటి రాక్షసులకడకు వెళ్లినకాడలఁ బ్రాణహానియే కలుగును. పాపభీతితో నవసరములేదు,

గనుక వారే వెళ్లరు. శ్రుతిచెప్ప నవసరము లేదు. "అప్రాప్తే శాస్త్రమర్థవ"త్తను న్యాయముకలదు. అప్పుడీశాస్త్ర మప్రసక్తప్రతిషేధమగునుగనుక శాస్త్రులుగారి యర్థము న్యాయముకాదు. వైదికాచారవిరుద్ధములగు నభక్ష్యభక్షణాద్యాచారములుగల చండాలపుల్కసాదులే తద్విరోధిజనులు; వారుండు చండాలవాటికలకుఁగాని చండాలురవద్దికిఁగాని వెళ్లవలదు. వెళ్లినయెడలఁ బాపముఘటించునని శ్రుతి తద్భాష్యముల తాత్పర్యము. రావణాది రాక్షసులును మారీచాదులును బ్రాహ్మణవంశ్యులు. ఆర్యేతరులు కారు. రావణాదులను జెప్పెడి పురాణేతిహాసములే వారు బ్రాహ్మణులగు కశ్యపపులస్త్యాదిమహర్షుల వంశములోని వారనియు శ్రౌతవిజ్ఞానవంతులనియు వైదికకామ్యాభిచారికాదికర్మానుష్ఠానముచేతనే సర్వలోకాతిశాయిబలపరాక్రమములు కలిగి వర్తించిరనియు ధర్మానుష్ఠానఫల మనుభవించిన పిదప దేవబ్రాహ్మణాపకారరూపాధర్మఫల మనుభవించిరనియుఁ జెప్పుచున్నవి. ఈనిషేధశాస్త్రమును శ్రౌతజ్ఞానవంతులగు రాక్షసులుగూడఁ బరిపాలింపవలసినవారే గనుకఁ దద్విరోధిజనులుగా రాక్షసుల గ్రహింప వలనుపడదు. వైదికజనవిరుద్ధాచారములుగల చండాలపుల్కసాదులే తద్విరోధిజనులు. వారు నివసించునది చండాలవాటిక. తదుభయసంసర్గముఁ బాపదాయకము. అనియే యీశ్రుతి తాత్పర్యము. పుణ్యజనస్థానమందుఁ బుణ్యశబ్దమును విడనాడి జనస్థానమని వాడినట్లు లంత్యజనులం దంత్యశబ్దము విడనాడి జనశబ్దము వాడఁబడినది. "అంత్యజనేష్వితి" యనియు "తమంత్యంజన"మనియు భాష్య మీయర్థమునే స్పష్టపఱచుచున్నది. ఇద్దరు వైదికులు పరస్పరము కలహించినను వైదికవిరోధులనుటకు వలనుపడదు. తానును దనమిత్రులగు కొందఱును వైదికులేగనుక వైదికత్వావచ్ఛిన్నప్రతియోగితాకవిరోధము వానియందు లేదు. అటులనే రాక్షసులు ద్వేషభావముచేతను దుర్వాసనచేతను గొందఱు సత్పురుషులతోఁ గలహించి

నను శ్రోత్రవిజ్ఞానవర్జనసామాన్యవిరోధులు కారు గనుక విరుద్ధాచరణులే విరోధులుగాఁ జెప్పఁబడిరని చెప్పకతీరదు. అట్టి చండాలాదులే యంత్యులు; వారిసంభాషణాదికమే బృహదారణ్యకమున నిషేధింపఁబడినది. రాక్షసులు శ్రౌతవిజ్ఞానముకలవారనుటకు రామాయణము సుందరకాండము స॥8॥ షడంగవేదవిదుషాం క్రతుప్రవరయాజినాం శుశ్రావ బ్రహ్మఘోషాంశ్చ విరాత్రే బ్రహ్మరక్షసాం॥ షడంగవేదాధ్యయనముచేసి మహాక్రతువుల నాచరించిన బ్రహ్మరక్షస్సులు రాత్రియందు వేదము పఠించుచుండఁగా హనుమంతుఁడు వినెనని చెప్పఁబడియున్నది. రావణుఁడు మహాగ్నిహోత్రియనియు వేదవిదుఁడనియుఁ బురాణప్రసిద్ధము. రావణుఁడు చెప్పిన వేదలక్షణగ్రంథము రావణభట్టని వైదికప్రసిద్ధము; గనుక మీరు చెప్పెడి యర్థము సరికాదు శ్రౌతవిజ్ఞానవంతులలో రావణఖరాదిరాక్షసులు చేరుదురు వారి నివాసమగు జనస్థానము దిగంతమనఁబడదు. వారును నంత్యులుకారు. పరిశేషన్యాయముచే సర్వధర్మబహిష్కృతులగు చండాలురే యంత్యులు; వారి నివాసమే దిగంతశబ్దవాచ్యమగు నంతము. వారిసంసర్గమే పాపదాయకము.

రాక్షససంభాషణ సహనివాసము పాపదాయకము కాదు. కనుకనే నారదాదిమహర్షులు రావణునితోఁగలసి ముచ్చటించినట్లు పురాణములలోఁ గథలుగలవు.

రావణాదిరాక్షసులే యసత్యభూతులు, ఇతిహాసములు కల్పితకథలంటిరా? అప్పుడగతిచేఁ జండాలురే యాంత్యులనకతీరదు. మఱియొకసంగతి గమనించవలెను. అథ యఇహ కపూయచరణాః కపూయాంయోనిమాపద్యేరన్ శ్వయోనింవా సూకరయోనింవా చాండాలయోనింవా"(పాపకర్మమువలనశ్వసూకరచండాలజన్మములువచ్చు)నని శ్రుతిచెప్పుచున్నది. శునకాదులస్పర్శ పాపదాయకముఁ బ్రాయశ్చిత్తా

ష్టము నని స్మృతులు చెప్పుచున్నవి. తత్సహపఠితుఁడగు చండాలుఁడు పాపకర్మజన్యుఁడుగాన వానిస్పర్శ శునకస్పర్శంబోలి పాపదాయకమగును. బృహదారణ్యకమునను పాపభయముననే యంత్యజుల స్పర్శ నిషేధింపఁబడెను గాన నీయంత్యజులు చండాలురనుటకు సంశయము లేదు. ఆపస్తంబసూత్రము రెండవప్రశ్న:-స్తేనోభిశస్తో బ్రాహ్మణో రాజన్యో వైశ్యోవా పరస్మిల్లోకే అపరిమితే నిరయే వృత్తే జాయతే చాండాలో బ్రాహ్మణః పౌల్కసో రాజన్యః వైణో వైశ్యః (స్వర్ణస్తేయమును బ్రహ్మహత్యయుఁ జేసిన బ్రాహ్మణుఁడు పరిమితనరకబాధ ననుభవించి పాపశేషమునఁ జండాలాదిజన్మమును బొందుచున్నాఁడు. యథాచండాలోపస్పర్శనే సంభాషాయాం దర్శనేచ దోషస్తత్ర్పాయశ్చిత్తం (చండాలస్పర్శనసంభాషణాదులవలనఁ బాపము సంభవించును. గనుకఁ బ్రాయశ్చిత్తము చేసికొనవలసినది) బృహదారణ్యకోక్తః అంత్యః చండాలో భవితుమర్హతి పాపహేతుస్పర్శవత్వేన ప్రతిపాదితత్వాత్ ఛాందోగ్యోక్తచండాలవత్. అథ యఇహ కపూయచరణాః కపూయాంయోని మాపద్యేరన్ శ్వయోనింవా సూకరయోనింవా చండాలయోనింవా ఇతి ఛాందోగ్యం చండాలః పాపహేతుస్పర్శవాన్ భవితుమర్హతి పాపహేతుకజన్మవత్వాత్ శ్వసూకరవత్. ఇట్టియనుమానములుగూడ మాకుసాధకములు. స్మృతులన్నియు మాయనుమానమున కనుకూలములు. దోషప్రాప్తిభయముచేఁ జండాలస్పర్శనాదుల నిషేధించెడి స్మృతులకు దోషప్రాప్తిభయముచే నంత్యజుల దర్శనస్పర్శనసంభాషణాదుల నిషేధించెడి బృహదారణ్యక శ్రుతిమూలమనుట న్యాయ్యమో యది దీనికి మూలముకాదనుట న్యాయ్యమో సహృదయులగు పండితులు గమనింతురుగాక ! చండాలపదమునకుఁ బర్యాయముగా వాడఁబడు నంత్యపద మీభాష్యమందుఁగలదు. ఇది అంతావసాయిపద సమానార్థకము. వాదోపవాదముల కవధియుండదు. ఈవిషయ మింతటితో ముగించెద.

— కర్ణోత్పల మన్మథుని బెండ్లియాడుట —

ఆ॥ "ఒక జలాశయంబునొద్దఁ గర్ణోత్పల తపము నాచరించెఁ దగనటంచు
నీవు చెప్పి, తా నెట్టెట్టి తపముండెఁ? జేతు తెల్లముగను దెలుపుమయ్య" ౩౮౦

వ॥ అనవుడు సూతుండు ౩౮౧

తే॥ "పార్వతీ పదపద్మమే పదముగాఁగ శ్రద్ధమైఁ దపముండి యా సరసిజాక్షి
తృప్తినొందినదగుచు నా దేవి వచ్చి "యీ హితముఁ జెప్పు"మనుటయు నిట్టులనియె,

ఉ॥ "నా కనురూపుఁడైన ప్రియనాథునిఁ గూర్చుటకై యతించి బల్
శోకమునొందె నాదుపిత, చుట్టములం బెడఁబాసె, రాజ్యమున్
లోకుల కొప్పఁజెప్పి సుఖలోపము వాటిలుచున్ నిరాగియై
ప్రాకటమౌ తపంబు సలుపంగఁ దొడంగినవాఁడు తల్లిరో!, ౩౮౩

ఉ॥ బాల్యమునందె వార్ధకము పర్వను నాకును గాన రూపసౌ
శీల్యసనాథుఁడైనపతి చేకురునట్టు లనుగ్రహించి చా
పల్యము నాయ రూపమును బ్రాయము నాకు నొసంగి త్యక్తచాం
చల్యతఁ దాపసుండయిన నాదుపితన్ సుఖిఁజేసి ప్రోవుమా" ౩౮౪

వ॥ అనియిట్లు వేఁడుటయు దేవి యిట్లనియె, ౩౮౫

మత్తకోకిల. మందవార వసూడుసంయుత మాఘమాస తృతీయయం
దందమున్ నెఱజవ్వనంబును నాత్మలోనఁ దలంచి పూ
ర్ణేందుబింబసమాన వక్త్రిరొ! యీ సరస్సునఁ గ్రుంకు, మా
దందకత్తెవు యౌవనాన్విత, నో యథార్థ మిదంతయున్. ౩౮౬

వ॥ అనియిట్లుపలికి యాదేవి యంతర్ధానంబునొందుటయు నాకతాద్యగ్యోగసంయుతయగు పూర్వోక్త మాఘతృతీయాతిథిం దజ్జలంబులం బ్రవేశించి దివ్యగాత్రియు యౌవనాన్వితయునై బహిర్నిర్గతయయ్యె, నంతలో భగవంతుఁడగు కామదేవుండు గౌరీవాక్యప్రబోధితుండై ప్రీతియుతంబుగా నాయమం బత్నిగాఁ గైకొనుటకరుదెంచి.

తే॥ "భాగ్యవతి! మన్మథుఁడ నేను, పార్వతి ననుఁ బనుప వచ్చితి, సతివిగా ననుమతింపు,
నిన్నుఁ బెండ్లాడఁ బ్రీతినై నేను వచ్చియుంటి, నింకఁ బ్రీతినా భార్యనొందె దీవు"

వ॥ అని పక్కాణించుటయుఁ గర్ణోత్పల యిట్లనియె, ౩౮౭

ఉ॥ "మంచిది మన్మథా! యదుగు మత్పితఁ, గన్యక స్వేచ్ఛతోడ వ
ర్తించుట యెప్పుడుం జనదు, తెల్పెదవి, న్నిటకున్ వివాహమం
దంచితమైన మేడగల, దందుఁ దపంబును జేయుచుండ నన్
గాంచినవాఁడు, రమ్మటకు గ్రక్కున, నే మొక లేగిపోయెదన్" ౩౮౮

వ॥ అని యిట్లుపలికి పత్నిసమీపంబునకుం జని పల్కెనిట్లు ౩౯౧

పృథ్వి॥ "అదృష్టమునఁ దండ్రి! నే నగతనూజ సేవించి స
మ్ముదంబొదవ యౌవనమ్మును గడించితిం గ్రమ్మఱన్,
సదా హృదిని నీవు చింతనము సేయుచుం, డందునన్
మదీయమగు పెండ్లి కిన్నరయొనర్చి హర్షింపుమా, ౩౯౨

తే॥ మన్మథోత్తమ యతికాంతి మంతుఁడైన సూనబాణుండు దేవిచేఁ జోదితుఁడయి
వచ్చియున్నాఁడు తండ్రి! నీవద్ద కిపుడ, యాలసింపక యుద్వాహ మాచరింపు"

వ॥ అని వాక్రుచ్చుటయు నతండు సంతుష్టుండై ౩౯౪

చం॥ 'అభినవయౌవనాన్వితవు నద్రిసుతాపరితోషితేష్టవ
ల్లభవున నై తపంబు సఫలంబొనరింపఁగఁ జాలితమ్మ, యో
యిభవరయాన! యిప్డుకద యెంతయు మామకజీవితంబునన్
విభవసమేతమయ్యెఁ బృథివీస్థలి నీప్సితమెల్లఁ దీరుటన్" ౩౯౫

వ॥ అని పలుకునెడ మన్మథుం డమ్మహీశు సమీపించి ౩౯౬

చం॥ "స్మితముఖియైన నీదుసుత శివప్రియయయిమ్ము మహీశ! నాకుఁ, బా
ర్వతి యనుపంగ నిచ్చటికి వచ్చితి నీకెనిమిత్తమై, జగ
త్త్రితయముగూడ మోహజలధిం బడఁద్రోయఁగఁ జాలియున్న యు
న్నతుఁడను, గామదేవుఁడను నామము నాది, రయంబుగఁ జెప్పితిన్" ౩౯౭

వ॥ అని వచించుటయు నమ్మహీనాథుఁ డగ్నిసాక్షికంబుగా సుత నతని కర్పించె;
నాసులోచన యతనికి రతితరువాతి ప్రీతిస్థానంబగుట నది మొదలుకొని ప్రీతినాఁ బేర్కొ
నంబడియె"నని వక్కాణించిన సూతుం గాంచి శౌనకాది మహర్షులు. ౩౯౮

— అక్షేశ్వరోత్పత్తి —

భుజంగప్రయాతము. చమత్కారభూనాథసద్వంశ మెట్టుల్
సమస్తంబు నిర్మానుషంబైన లోకం
బమార్గానఁ బోకుండ నానర్తమం దే
పుమాంసుండు రాజయ్యె? బోధింపు మాకున్" ౩౯౯

వ॥ అని యడుగుటయు సూతుం డిట్లనియె, ౪౦౦

పృథ్వి॥ "బృహద్బలుఁడు పోరునన్ బిలుకుమార్గఁ గాఁబడ్డపై
సహాత్మసుతబంధుఁడై జనము సత్యసంధాఖ్య తా
న్మహీష్టు తపముండు హర్మ్యమున కేగి శోకార్తతన్
రహఃస్థితుని గాంచి యంజలిని బట్టి సేయిట్లనున్, ౪౦౧

కం॥ "క్షీణించె నరద్వంశము, క్షోణీశా! జ్ఞాతియేఁ జూపడఁ డొకఁడున్,
బ్రాణేశరహితయగు సతిరీతి ధరాకాంత యెట్లు రక్షణఁ గాంచున్? ౪౦౨

ఉ॥ రాష్ట్రమరాజకంబయిన అంతులుసల్పి బలిష్ఠులల్పులన్
గష్టము పెట్టుచుంద్రు పరకాంతల బల్మినిబట్టి జారులా
త్మేష్టము తీర్చికొంద్రు పెరయిండ్లను జొచ్చి యథేచ్ఛఁ జోరు లు
ద్దిష్టము దీసికొంద్రు జగతీపతి యానతి లేమి దుష్టతన్, ౪౦౩

ఆ॥ రాజభయమునుండి రక్షింత్రు మర్యాద, గాన రాజ్యభరము మాని నరవిఁ
బెండ్లియాడి మరల బిడ్డలఁ గనుమయ్య, నుమ్ముఁ గరుణతోడ మనుపుమయ్య" ౪౦౪

వ॥ అని యిట్లు ప్రార్థించుటయు రాజిట్లనియె. ౪౦౫

ఆ॥ "సన్యసించి మగుడ క్ష్మాచక్రమేలంగ నుత్సహింప నేను వత్సలార!
యూర లెంత కష్టమైనియుఁ బెట్టుండు, పెండ్లియొల్ల నొల్లఁ బిల్లవాండ్ర ౪౦౬

కం॥ పుత్రులుగలుగంగ మిమ్ముఁ బరిత్రాణము చేయఁగలుగు కోఁడు లభింపన్
క్షత్రియవంశము గలుగఁ బవిత్రంబగు నొక్క తెరవు వినుఁడు వచింతున్, ౪౦౭

తే॥ పరశురాముండు మున్ను కోపహతచిత్తుఁడగుచు గర్భస్థులైనట్టి యర్భకులను
గూడ గొడ్డంట ఖండించి కుంభినీతలంబు నిఃక్షత్రమొనరించె దంబువీరా; ౪౦౮

చం॥ పదపడి క్షత్రియాంగనలు పల్వురు కామసుఖంబు పొందఁగా
బాదసిన వంశనాశనము నొయ్యన దిద్దుకొనంగ నెంచి హా
ష్టదులగు మేదినీసురుల సంగతిఁ బుత్రులఁ గాంచి వారిచే
నదిమొద లేలఁజేసి రిలయంతయుఁ దొల్త నరాజకస్థితుల్, ౪౦౯

తే॥ అట్లుగాన బృహస్పతులు ననుఁగు సుతులు లలి ఋతుస్నాతలగుచును వలసినట్టి
బ్రాహ్మణులతోడ భోగించి ప్రజల నేలు రాజపుత్రులఁ గన నుండె రాజపథము,

తే॥ అదియుఁగాక శుభంకరమైన కుండ మొండు వాసిష్ఠమను పేర నుండెనందు,
దాన ఋతుకాలమున నారి తానమాడ నపుడ తాలుచు గర్భంబు, నడుగ నేల? ౪౧౧

కం॥ ఆకుండపుమహిమనున ప్రాకట తత్క్షత్రిణులకు బాపలవలనన్
శ్రీకరమగు క్షత్రియకుల మాకరణి జనించియుండె నక్కాలమునన్, ౪౧౨

కం॥ ఏయే క్షత్రియభామిను లేయేద్విజపూరుషులను నీక్షించిరో య
ట్లాయా బ్రాహ్మణపుంగవు లాయా కామినులతోడఁ నటుచని భక్తిన్ ౪౧౩

కం॥ శ్రుతిమంత్రోచ్చారపురస్కృతముగ నవగాహనంబుచేసి గొలమిమ్మై
నతులిత తీర్థమహత్త్వను గృతరతి వారలకు సుతులఁ గృపఁజేసి రొగిన్, ౪౧౪

ఉ॥ క్షత్రియ వృద్ధిఁగోరి ఋషిసత్తముఁడైన వసిష్ఠుఁ డచ్చటన్
బుత్రదమైన మంత్రముల మున్ను ప్రయోగముచేసె, స్నాతులౌ
మాత్రన దంపతు ల్సరవి మానక పుత్రులు గల్గుచుండుటన్
బుత్రదమంచుఁ జెప్పఁబడె భూమిని దద్వరకుండ మవ్విధిన్, ౪౧౫

కం॥ కాన బృహద్బలనామకభూనాయకు భార్యలటకుఁబోయి కడంకన్
స్నానమొనర్తురు గా కిది నూనము, వారలకు రాదు న్యూతనయెదియున్, ౪౧౬

ఉ॥ అప్పులనుండి యగ్నియును నశ్మమునుండియు లోహముం గరం
బొప్పెడి బ్రహ్మవీర్యమునుండియు క్షత్రియుఁ డుప్పతిల్లుటల్
తప్పక స్వస్వయోనుల నె తద్వర తేజ మడంగుటల్ బుధుల్
చెప్పిరిశ్లోకరూపమునఁ జేయుఁడుపోయి సదుక్తవైఖరిన్" ౪౧౭

వ॥ అనియిట్లు వాక్రుచ్చుటయుఁ దదనుమతంబున రాజభార్యలై మువురును ఋతుస్నాతలై పుత్రదాఖ్యతీర్థంబున జలకమాడి బ్రాహ్మణాచరితంబగు సత్ప్రసంగంబున బతిపతులగుచుం బోలుపారిరి, యట్లున్న రేంద్రునకు నూటయయిదుగురుకొడుకు లుద్భవించి వంశవృద్ధికరులైరి, యందుఁ బెద్దయైన యటుం డానర్తదేశంబునకుఁ బతియై యటేశ్వరుం బ్రతిష్ఠించె"నని యిట్లు సూతుండు వచించుటయు మహర్షు లిట్లనిరి,. ౪౧౮

చం॥ "ఎవరువిధించి రాతనికి నియ్యటనామము సూత! తత్కుల
ప్రవరులనామము ల్పనికిరాక త్యజించిరె? యిట్టిముద్దుపే
రవని సురాళి పెట్టినదొ? యమ్మకె వేడుకయయ్యెనో యమా
త్యవరులకే రుచించినదొ? యంతయుఁ జెప్పుము వింతయయ్యెడున్" ౪౧౯

వ॥ అని యిట్లు ప్రశ్నించుటయుఁ బౌరాణిక శ్రేష్ఠుండగు సూతుండు వెండియు

ఆ॥ "తల్లిపెట్టుకొనదు, ధరణీసురు ల్పెట్ట రట్టినామ మతని కార్యులార!
ప్రెగడలేని యట్టిపేర్పెట్ట యత్నింప, దున్నకథవచింతు నూయనుండు, ౪౨౧

వ॥ దశార్ణదేశాధిపతి తనూజయగు బృహద్బలునిభార్య రూపాఢ్యుండగు బ్రాహ్మణుంగూడుకొని పుత్రతీర్థంబున స్నాతయై యింటికేతెంచుచు నధ్వమధ్యంబున వ్యవాయంబునకు దొరకొన వీర్యంబువిడిచి విప్రుండు లేవఁబోవుటయు ౪౨౨

మత్తకోకిల. "అటనఁజేయుచు రాజమార్గమునందు బ్రాహ్మణవర్యుఁ డి
ప్పటికి నిప్పుడె కాంచియుండినవాఁడు కావున నీవటుం
డటసమాఖ్యమహీపురందరుఁడై చిరాయువునొంది యు
ద్భటసపత్నులఁగూల్చితాఁ బుమపత్యముంగను బాలకన్" ౪౨౩

వ॥ అని దేవనిర్మితంబగు నాకాశవాణి వచించుటంజేసి యాతండటాఖ్యాయుం డును వంశోద్ధారకుండునునై యాతక్షేత్రంబున కరుదెంచి తనపేర లింగంబు స్థాపించె

—యాజ్ఞవల్క్యాశ్రమమాహాత్మ్యము—

తే॥ యాజ్ఞవల్క్యాశ్రమంబున నస్యమచట నజ్ఞులకుఁగూడ సిద్ధిదంబగుచునుండు,
యాజ్ఞవల్క్యుండు తపముండి యచటఁదొల్లి గురుహృతములగు వేదములు మరలఁగొనియె"

క॥ అనవుడు మునులిట్లనిరి, ౪౨౮

తే॥ "ఎవ్వ రాయాజ్ఞవల్క్యమునీందుఁడు) నొజ్ఞ? వేదములెప్పి మొదట నాకిద్వదగ్ర్యుఁ
డేలహరియించెఁ? గ్రమ్మఱ నితఁడువాని నెట్లుసాధించె? వివరించి యెఱుఁగఁజెపుమ"

వ॥ అని యిట్లడుగుటయు వెండియు సూతుండిట్లనియె, ౪౨౯

సీ॥ "వర్ధమానాహ్వయ వరపురంబున భార్గవాన్వయంబునఁ బుట్టువందినాఁడు
విడువక తా నాల్గువేదంబులనుగూడ శ్రద్ధమైఁ దుదవెళ్లఁ జదివినాఁడు
పాణినీయముదొట్టి బహువిధశాస్త్రముల్ జిహ్వాగ్రవర్తులం జేసినాఁడు
బడిఁబెట్టి భూసురార్భకులకు దయతోడ నిఖిలవిద్యలు చక్క నేర్పినాఁడు
లేఁడులేఁడెందు నీసాటివాఁడనంగఁ బుడమిపైఁ జాలఁబ్రఖ్యాతి వడసినాఁడు
యాజ్ఞవల్క్యున కాచార్యుఁడైనవాఁడు అవనిసురులార! శాకల్యుఁడనెడివాఁడు,

వ॥ అతండు మహీపతికిఁ బురోహితుండై యహరహంబును నలిని ధర్మకర్మంబులనుజేయించి యర్చితుండై శిష్యునొక్కని నియమించి హోమాదివిధానంబు సప్రమాణంబుగా వక్కాణించి వచ్చుచుండెడివాఁడు, శిష్యుండును జాగరూకుండై సకలంబును నిర్వర్తించి యవనిపాలకున కాశీర్వాదమిచ్చి వచ్చెడివాఁడు, శాకల్యుఁడట్లు పౌరోహిత్యంబునెగపుచుఁ బార్వతీపరిణయంబునఁ బరమనింద్యమైనపనిఁయొనరించి పశుపతిచే మనుష్యయోనింబుట్టి శపింపఁబడిన బ్రహ్మ యవతారమగుయాజ్ఞవల్క్యునొకనాఁటి నృపమందిరశాంతినిర్వర్తనంబునకై నియోగింప నతండుతారుణ్యగర్వంబున సర్వాంగసంగతంబులగు గణికానఖక్షతంబుల నిర్లజ్జతం బ్రకటించుకొనుచు శాంతికంబు నిర్వర్తించి తదీయోదకంబు నిచ్చుటకుఁగా జనపతిసకాశంబునకుఁజనుటయుఁ దత్పార్థివుండు తాద్రుగ్రూపుండగువిటుంబోడ గాంచితదుక్తాశీర్వాదంబు గ్రహింపక ౪౩౦

క॥ "మంచముపైఁ గూర్చుండితి, నించుక పండ్లేనిదోమ నింకను, గానన్
బంచంగల స్థంభముపై నుంచుము పొ మ్మిమ్మజలంబు నో ద్విజవటుకా!" ౪౩౧

వ॥ అని పలుకుటయు యాజ్ఞవల్క్యుఁ డయ్యవమానంబు సైఁపనోపక యామొక్కరంబునుద్దేశించి శాశ్వతంబగు బ్రహ్మంబును ధ్యానించి "ద్యాంత్వామాలింగ్య ఇత్యేవ" యను యాజుషమంత్రంబు నుచ్చరించి దానిపై శాంతికసలిలం బెగఁజల్లుమాత్రంబున నయ్యది పల్లవశోభితంబును ఫలపుష్పవిరాజితంబును నయ్యెఁ దానిం దిలకించి తన్నరపాలుండు ౪౩౨

తే॥ "అయితినిప్పుడు శుద్ధుండ ననిదేవ! యట్లుగావున వేగంబ యదియుమంత్ర
మునను నామీఁద నభిషేకమునుబొనర్పు, శిరమునందునధరియింప సిద్ధమంటి" ౪౩౩
వ॥ అనుటయు యాజ్ఞవల్క్యుతోడు ౪౩౪
తే॥ "అస్మదభిషేకమునకు నీ వర్హతముఁడ వెన్నటికిఁగాఁడఁ గావు మహీశశత్ర!
కాన మద్గురువర్య సకాశమునకు నరుగుచున్నాఁడ నిప్పుడే, యాజ్ఞయిమ్ము" ౪౩౫
వ॥ అనినవిని వెండియు రాజన్యుండు ౪౩౬
కం॥ "నీకిచ్చెద గుఱ్ఱంబు, బహూకృతిగావింతు సేలు, లొసఁగెద ధనముల్,
నా కభిషేకముచేయుము ప్రాకటితమ్మంత్రమునను బ్రాహ్మణవర్యా!" ౪౩౭
వ॥ నావుడు యాజ్ఞవల్క్యుండు మఱియునిట్లనియె ౪౩౮
ఆ॥ "హవనపరిసమాప్తియందునఁ దప్ప నమ్మంత్ర మింకొకప్పుడు నదికిరాదు,
వలసినప్పుడెల్ల వశమానె యభిషేకవిధిని జరుప నెట్టివేత్తకేని" ౪౩౯
వ॥ అనియిట్లు వాక్రుచ్చి యాజ్ఞవల్క్యుం డలక్ష్యంబుగా నాచార్యసదనంబు
నకుఁ జనియె, మఱునాఁడు శాకల్యుండు మహీపతియింటికింబో నతండు ౪౪౦
కం॥ "నిన్నటి శాంతిక్రియజరుప న్నీ వెవ్వాని నిటకుఁ బంపించితో యా
సన్నుత శిష్యునె నేఁడును మన్ననమైఁ బంపుమయ్య మహీసురవర్యా!" ౪౪౧
వ॥ అనవుడు శాకల్యుండు మందిరంబునకుం జని యాజ్ఞవల్క్యుం బిల్చి
తే॥ "ఈదినంబునఁ గూడ మహీశునింటి శాంతికంబును గావింపఁ జనుము పుత్ర!
యున్నవారంద ఉండఁగా నిన్నెయతఁడు పంపుమనె, నైతి వభిమానభాజనమవు"
వ॥ అనినవిని యాజ్ఞవల్క్యుండు ౪౪౪
శా॥ "తచ్ఛుద్ధేతరునింటి కేను జన నోతాతా! యదేమందువే
నుచ్ఛిష్టుండతఁ, డేను రాజనని యెంతో విఱ్ఱవీఁగుల్ మదిన్,
స్వచ్ఛాంబుల్లోని నేను నిన్న తలపైఁ జల్లన్ సమీపించుచున్
దుచ్ఛుండై యటఁజూపెఁ గంబమును దత్తోయంబులం బోయఁగన్, ౪౪౫
కం॥ కానిమ్మని నేనప్పుడె యా నీరముతోడ స్తంభ మభిషేకింపన్
బ్రూనయ్యెనయ్య యయ్యది తా నిమిషములోన జేనితల నేలఁబడన్"
వ॥ అనవుడు శాకల్యుండు వెండియునిట్లనియె, ౪౪౭
చం॥ "కనుకనె పేరుపెట్టినను గట్టిగఁ బంపుమటంచుఁ జెప్పె నా
జనపతి, కావునం దడవుసల్పకయేగు, మవజ్ఞసేయఁగన్
జనదు నృపాలు, దాన మది చయ్యన నాగ్రహమూను, నాక్రియన్
బొనరుచువారు వారలకుఁ బూర్తిగ నప్రియమౌదు దర్భకా!" ౪౪౮

ఆ॥ అలుకదీర్పఁగలిగినట్టి సువస్తువుల్ నిత్య మెడఁప వెదకు భృత్యజనులు
చెవులుపిండుచుండు చెఱునృపాలురకేని మెల్ల నెత్తికెక్కి మెలఁగఁగలరు, ౪౪౯

సీ॥ మానావమానము లిమ్మదిలోన సమముగా భావింపఁగలవాఁడె ప్రభుహితుండు,
సమయానుసారియై సర్వకార్యములను నెఱవేర్పఁగలవాఁడె నృపసఖుండు,
సర్వంబు సహియింపఁజాలినయోర్పుతో వర్తించువాఁడె రాడ్వల్లభుండు,
ఎకిమీనిమానసం బిటువంటిదని మది ధ్యానింపఁగలవాఁడె తత్ప్రియుండు,
కాన నవమానపఱచెనన్ కనలువదలి భూమిపాలునియింటికిం బోయికమ్ము,
దాటఁదగనిది నేఁజెప్పుమాటగాద, నిది సనాతనధర్మమోయీ కుమార!" ౪౫౦

వ॥ అని సెలవిచ్చుటయు నయ్యాజ్ఞవల్క్యుండు ౪౫౧

కం॥ "కోఱిమాలినపనులన్నియుఁ బురపుర కావింపుమనుచుఁ బోరాడెడిచోఁ
బరిపాటిం బాటింపమి గురునానతిదాటుటయును గొనకుఁ బోసంగున్ ౪౫౨

కం॥ కాన బలాత్కారంబుగ భూనాథునికడకునన్నుఁ బుచ్చెదవేనిన్
నే నిన్నువిడిచి మఱియొకస్థానమునకుఁ బోవువాఁడఁ దడయక యిటకున్, ౪౫౩

ఆ॥ గర్వభరమునూని కార్యమకార్యంబు నెఱుఁగలేక మీఁదికెగయునట్టి
గురుఁ బరిత్యజించి యరుగ మహాత్ములే యిష్టపడిరి, యింకనేమిగలదు" ౪౫౪

వ॥ అని నిరాకరించుటయు శాకల్యుండు తద్దయుం గోపించి గద్దించుచు ౪౫౫

ఆ॥ "ఒక్కయక్కరంబె యొసఁగినీ యవ్వాని యప్పుదీర దెంతయర్థమిడినఁ
గాన నేను నీకుఁ గఱపినచదువెల్ల వెళ్లఁగ్రక్కి యవలవెళ్లు పిదప" ౪౫౬

వ॥ అనిపలికె యాథర్వణంబులగు నాదబిందుమంత్రంబుల నభిమంత్రించి యువ
కంబుఁ ద్రావింపుడు నతఁడు న్యాపలితేంద్రియుండై వేదాంతశాస్త్రంబు దక్కఱనుండ
వెళ్లఁగ్రక్కి బిట్టులుకమై నిట్టనియె, ౪౫౭

తే॥ "నీది యొకయక్షరముగూడ లేదు నాదు నుదరమందునఁ, గానఁ గా వొజ్జవీవు,
నేను శిష్యుండనుంగాను నీకు, నింక నేమిచేసెదవయ్య నేనెటకుఁజనిన?" ౪౫౮

వ॥ అనియిట్లు లోఁకనాఁడె చిరంతనస్థానంబునుండి కదలి సిద్ధిదంబులగు క్షేత్రంబు
లెక్కడనని యడుగ నడుగ నందుఁ గొందఱు ౪౫౯

తే॥ "హాటకేశ్వరమను పేర నలరునట్టి క్షేత్ర మేజంతువులకును సిద్ధిదంబు,
కాదు వితయొంతమాత్ర, మకోఁగాకయద్ది, యూరకటనుండువారికే యొసఁగు సిద్ధి"

వ॥ అని చెప్పుటయును నా క్షేత్రంబునకేగి గాయత్రీన్యాసంబు జపియించుచు

భాస్కరుం బ్రతిష్ఠించి యొకసంవత్సరము సపర్యసేయ నతండు దారుణతేజం బుపసంహరించివచ్చి దర్శనమిచ్చి ౪౬౧

తే॥ "యాజ్ఞవల్క్య! భవన్మతియందునీవు దేనిఁగోరి జపించెదో తెలియఁజెప్పుము,
సకలము నొసంగిపోయెద సత్వరముగ, నొసఁగరానిది నీయెడ నుండ దెదియు"

వ॥ అనుటయు యాజ్ఞవల్క్యుండిట్లనియె, ౪౬౩

కం॥ "గ్రహనాథా! నీకు నను గ్రహమే యుదయించునెడలఁ గాదన కిపుడే
రహి నధ్యయనము సేయింపు మహాధ్యాపకుఁడవగుచుఁ బుత్రునకటులన్" ౪౬౪

వ॥ అనినవిని భాస్కరుండు ౪౬౫

తే॥ "నేను నీమీఁదిదయచే ననూనతేజమెల్ల నుపసంహరించి నీయెదుటఁబడితిఁ,
గానచో మామకీనవరా ఖరకరముల నెంతయును మాడిపోవుచుంటివిపుడు నీవు,

తే॥ అట్లుగావున నీకుండమందు స్వయము యాగమోదితసారస్వతాఖ్యమంత్ర
నికరముంచెద, నీవిందు నీరమాడి చదువు మొకసారి శ్రుతి కంఠసంస్థముగును,

కం॥ వేదార్థమెల్లనీకు సుబోధంబై యుండుభంగిఁ బూర్ణతరాశీ
ర్వాదంబు సేయుచుంటిని, మేదిన్యమరాగ్రగణ్య! మేకొను మింకన్" ౪౬౮

వ॥ అనవుడు యాజ్ఞవల్క్యుండు క్రమ్మఱనిట్లనియె, ౪౬౯

చం॥ "ఇది యిటులౌనుగాక జగతీశ్వర! యింకొకమాటయున్న, ద
య్యదియును విన్నవింతువినుము, మత్యభిమాని మనుష్యధర్ముఁ, డె
య్యది యెట్లైన వానికడ నధ్యయనం బొనరింపనొల్ల, నా
మది కని పెట్టి నీవు దయ మన్ననసేయఁగవయ్య ప్రమోక్కుదన్" ౪౭౦

వ॥ అని పట్టుపట్టుటయు రవి యఘుమనువిద్య నుపదేశించి ౪౭౧

కం॥ "గుఱ్ఱముల చెవులదగ్గఱఁ గుఱ్ఱఁడవై యుండి చదువుకొను, శ్రుతిరసమున్
జుఱ్ఱుము, మన్ముఖమునవినఁ జుఱ్ఱుమనుం గాయమెల్ల, శోషిలె దంతన్" ౪౭౨

వ॥ అనిపలుకుటయు నతండు సూక్ష్మరూపంబున హయకర్ణంబు లాశ్రయించి సూర్యునివలన వేదాధ్యయనం బొనరించి సకలవేదార్థసంయుతంబగు నుపనిషత్తును గావించి జనకచక్రవర్తికి వ్యాఖ్యానముచేసి వేదసూత్రకారకుండగు కాత్యాయనుఁ బుత్రుఁగాఁ బడసి కళేబరంబువిడిచి స్వసామర్థ్యంబునఁ దత్తేజంబు బ్రహ్మరంధ్రంబు నుండి బ్రహ్మశరీరంబున యోజనంబుచేసె" నని సూతుండు నాశ్రమచ్చుటయు ఋషు లిట్లనిరి, ౪౭౩

బ్రాహ్మణపత్త్రిక

విన్నపము.

బ్రాహ్మణపత్త్రికలోఁ బ్రకటింపఁబడు గౌతమధర్మసూత్త్రములును, ధర్మశాస్త్రసంగ్రహమును, వర్ణాశ్రమధర్మనిరతులగు నెల్లప్రజలకు మిక్కిలిముఖ్యము లైనవనువిషయము ఎల్లరకుఁ దెలిసిన దే. ఈరెంటిలో "గౌతమధర్మసూత్త్రము" బహుప్రాచీనమైనధర్మశాస్త్రము; వెండియు మిగులఁబెద్దగ్రంథము. దానివలన నీయాఱవసంచికమొదలు రెండుఫారములవంతున దానిని ముద్రించి ప్రకటింప నిశ్చయించుకొనినారము. అట్లు చేయుదుమేని, ఈగ్రంథమునకుముగియ మూఁడేండ్లకాలము పట్టును. ఈపత్త్రిక వెలువడినప్పటినుండి డబ్బుల్ క్రౌన్ ఫారము ౧ కి ౧౬ పుటలవంతున ౩ ఫారములు అనఁగా ౪౮ పుటలు కలవిషయము మాచదువరుల కందఁజేయుచున్నారము. గౌతమధర్మసూత్త్రములు శీఘ్రకాలమున ముగింపవలయు నని తలఁచి, ౪౮ పుటలు కలయీపత్త్రికను ఈయాఱవసంచికమొదలు ౩౨పుటలు కలదిగాఁ బ్రకటింపఁ బూనినారము. ఆంధ్రదేశమున నిన్నిపుటలు కలపత్త్రిక, ఇప్పు డీపత్త్రికకు నిర్ణయింపఁబడిన చందారూ ౧-౮ అణాలకు, ఇది తప్ప వేఱొండుపత్త్రిక లేదని నొక్కి వక్కాణించుచున్నారము. ప్రకటింపఁబడువిషయము లమూల్యములు; ఏవో నాల్గు చవిసారము లేనిమాటలతో వెలువడునట్టి పత్త్రికలవంటిది, ఈపత్త్రిక కాదనుఁడీ! ఋషులసంప్రదాయము తెలియఁగోరువారికెల్లరకు నీపత్త్రికలోఁ బ్రకటింపఁబడు గౌతమధర్మసూత్త్రములును, ధర్మశాస్త్రసంగ్రహమును ముఖ్యము లైన వని మే మిటఁ బ్రత్యేకముగ వ్రాయఁ జాలము. "ఇది మంచిది! అది చెడ్డది" అని గ్రహించుబుద్ధిమంతులకు వీనివిలువ యిట్టి దని తెలియును. కాని తెలియక పోదు. దీనికి నిర్ణయింపఁబడినచందాధనము అత్యల్పమనియుంగూడ వారికిఁ దెలిసిన దే. చందాధనము ఎక్కువ చేయఁబడినచో బీద లైనవారి కందలివిషయము లందఁ జాల వని తలఁచి చందాధనము ఇప్పట్లో వృద్ధిపఱుపవలయు నని ఎంచలేదు. ఈసంవత్సరాంతములోపల రెండువేలమంది చందాదారులు మాకు లభ్యపడినపక్షమున, చందాధనము వృద్ధిచేయఁ జాలము. ఈచందాకే ౩౨ పుటలతో నీపత్త్రిక వెలువరించుచుందుము. రెండువేలమంది చందాదారు లొకవేళ నీసంవత్సరాంతములోపలఁ జిక్కకపోయిరేని, తప్పక చందాధనము వృద్ధిచేయుదుము; కాని చేయక పోము. ఇప్పటితీరున నీపత్త్రికలో మఱే విషయము ప్రకటింపక గౌతమధర్మసూత్త్రము లే ప్రకటించుచువత్తు మేని అది ముగియునప్పటికి ౬౦౦ వందలపుటలు కలగ్రంథ మగును. అప్పుడు ఆగ్రంథము ప్రతి ౧ కి పదిపదునైదు రూ. లు వెలకుఁ జిక్కునే కాని దానికంటెఁ దక్కువవెలకుఁ జిక్కఁబోదు. ఇది ముమ్మాటికి నిశ్చయము. ఇంతవెల కలపెద్దగ్రంథము కొనుటకెల్లవారికి శక్తియుండదు. ధనవంతులు సైతము ఇంతపెద్దవెలకు ఈగ్రంథము కొన జంకెదరు. అట్లు ఈగ్రంథముఁగొనుటకు ధనవంతులకే శక్తి లేనప్పు డిఁక ధనహీనులవిషయమై మేము చెప్పవలయునా? వ్రాయఁ బనిలేదుకదా! ఆస్తికు లగునో మహాజనులారా! ఋషులసంప్రదాయము తెలియఁగవలయు నని మీకుఁ గోరిక కల దేని, వెంటనే సం. ము. ౧ కి. ఈపత్త్రికకుఁ గట్టవలసిన చందాధనము రూ ౧-౮ అ. లు.

మణిఆర్డరు చేసి పంపుఁడు వి. పి. ద్వారా పంపమని వ్రాయకుఁడు ఈసంవత్సరాంతములోపల రెండువేలమంది చందాదారులు లభ్యపడక పోవుదురేని, తప్పక చందాధనము ద్వితీయసంవత్సరారంభముననే వృద్ధిచేయఁబడును. ఈప్రథమసంవత్సరమధ్యలోఁ గ్రొత్తచందాదారులుగఁ జేరువారికిఁ దత్పూర్వము ప్రకటింపఁబడిన గౌతమధర్మసూత్రములోనిభాగమును, ధర్మశాస్త్రసంగ్రహములోనిభాగమును, ప్రత్యేకముగ ముద్రించి సంవత్సరాంతమునఁ బంపెదము. అట్లు చేసినచో సంవత్సరాంతముననప్పటికిఁ జేరినసంచికలతో మేము పంపెడి గౌతమధర్మసూత్రభాగమును, ధర్మశాస్త్రసంగ్రహభాగమును, చేర్చి బైండు చేసికొనవచ్చును. దానివలన సంవత్సరమధ్యఁ గ్రొత్తగఁ జందాదారులుగఁ జేరెడివారికిఁ దత్పూర్వము వెలువడినగౌతమధర్మసూత్రములోనిభాగమును, ధర్మశాస్త్రసంగ్రహములోని భాగమును, తమకుఁ జేరదని సంశయింపఁబనిలేదు. త్వరపడి చందాదారులుగఁ గా నెల్లజనులు ప్రయత్నింపఁ బ్రార్థితులు.

సంవత్సరాంతములో రెండువేలమంది చందాదారులు, నిర్విఘ్నముగనీ పత్త్రిక వెలువడుచుండుటకు వలయు నని మేము కోరినను, ఒక్కపెట్టున నేక కాలమున రెండువేలమంది చందాదారులు మాకుఁ జిక్కఁబోరు. దానివలన నవిచ్ఛిన్నముగ నీపత్త్రిక వెలువరించుటకుఁ జాలినంతధనము కావలయును. ఇట్టిఘనకార్యములకు మున్ముందుగఁ బెట్టవలసినంతధనము కలిగి యీగొప్పపని చేయఁ బూనినవారము కాము. వర్ణాశ్రమధర్మములు శిథిలమగుచున్నవి. వాని నిలుప వర్ణాశ్రమధర్మనిరతులలో ధనవంతు లెవ్వరును పూనకున్నారు. అట్లు వారు వాని నిలుపఁ బ్రయత్నింప లేదని, మే మూరకుండ రాదనియు, వారు చేయవలసినయత్నమే, మేముకూడఁ జేసినచో వారాస్తికులగుటవలనఁ దోడ్పడక పోరనిగట్టిగ నమ్మి యీకార్యము నిర్వహింపఁ గడఁగినారము. ముందుగఁ బైక మిచ్చినపత్త్రిక యవిచ్ఛిన్నముగ నాల్గుకాలములపట్టునడచునో నడవదో యని సందేహింపక, ధనవంతు లైనసనాతనధర్మనిరతులెల్లరు, చందాధనము పంపుటతోనే తృప్తిపడియుండక, పత్త్రిక నిర్విఘ్నముగనడచుచుండుటకై ప్రత్యేకించి ధనసాహాయ్యము చేయఁ బ్రార్థితులు.

ప్రధానపోషకులకు	సం.ము ౧ కి	రూ.	౧౦	౦	౦
పోషకులకు	,,		౫	౦	౦
అభిమానులకు	,,		౩	౦	౦
చందాధనము	,,		౧	౮	౦
గ్రంథాలయములకు చందాధనము			౩	౦	౦

పలయువారలు యస్. వి. రంగాచార్యులు,

బ్రాహ్మణపత్త్రికా కార్యనిర్వాహకుఁడు,

71 సన్నిధివీధి, మాంబళము, సైదాపేట అని వ్రాసినఁ బడయఁగలరు.

గోటుకుంట్ల ముద్రాలయము, ౧౫ బ్రాడ్వే, మదరాసు.

౧౧ రాచూరి సుబ్బయ్యగారు - శ్రీ శ్రీ విరూపాక్షసంస్థాన ప్రధానమంత్రి
౧౨ ఘంటంభట్లగారి వెంకటభుజంగముగారు - ముసలాపురం
౧౩ దండు గుండేరావుగారు, కరణము - ...
౧౪ తిగుళ్ళ కృష్ణారెడ్డిగారు. పటేలు - ...
౧౫ కాకుమాను హనుమయ్యగారు, నర్సారావుపేట
౧౬ పిల్లలమర్రి సోమరాజులుగారు, తహశీలుదారు, గురిజాల
౧౭ తిప్పరాజు కామేశ్వరరావుగారు, కరణం, దుగ్గిరాల
౧౮ భాస్కరరాయని వెంకట రామయ్యగారు, వంగపల్లి
౧౯ నరసింహస్వామివారు, యాదగిరి
౨౦ బీరకాయల రామారావుగారు, రాయగిరి
౨౧ శివలెంక శంభులింగయ్యగారు, డాక్టరు, హనుమకొండ

చందా యీవలసిన పోషకులు, సహాయులు.

పో ష కు లు

౧ అల్లాడి లక్ష్మణరావుగారు, కరణం, జంగపల్లి
౨ సింగీతము అమృతరావుగారు, మక్తేదారు, కొన్నె
౩ గూడూరి వీరసాంబశివరావు సర్దేశపాండ్యాగారు, మానుకొండవారు

స హా యు లు

౧ పట్వారి నారాయణరావుగారు, క్షీరసాగరము
౨ నెల్లుట్ల నరసింహారావుగారు, చినమడూరు
౩ మెదక్ కిషన్ రావు దేశముఖుగారు, నల్లపల్లి
౪ నార్లపాటి వెంకటసుబ్బారావుగారు, నల్లపల్లి
౫ జానపాటి సుబ్రహ్మణ్యంగారు, ఆక్టింగు కరణం, పాపయపాలెము
౬ చిక్కరాజు మట్టుపల్లి రావుగారు, కరణం, చెలకుర్తి
౭ జూటూరి వెంకటరత్నముగారు, వకీలు, గుంటూరు
౮ కవులూరి నరసింహారావుగారు, ఈలపోలు
౯ గోటేటి వేణుగోపాలరావుగారు, పోలీసు సబిన్‌స్పెక్టరు, ప్రత్తిపాడు

అభినవసరస్వతి

పత్రికాధిపతి:— జానపాటి పట్టాభిరామశాస్త్రి.

ఇది యొకమాసపత్రిక. ఇందు వర్ణాశ్రమధర్మబోధక గ్రంథములును విమర్శనములును వ్యాసములును ప్రకటింపబడును. చందా సం॥ 1 కి రు 3—0—0

ఈ కార్యస్థానమున వెలకు దొరకు పుస్తకములు.

1	అశ్వీయాచార్యవిజయము	...	0	4	0
2	కరణికోద్ధారిణి [పూరె వీరభద్రకవి]	...	0	4	0
3	వాసంతికాపరిణయ నాటకము	...	0	4	0
4	కంసవధ నాటకము	...	0	8	0
5	చమత్కారమంజరి [సింహాద్రి వెంకటాచార్యులు]		0	4	0
6	విరూపాక్షపీఠగురుపరంపర	...	0	2	0
7	నీతిగీతులు [సుమతిశతకమునకు సంస్కృతము]	.	0	2	0
8	విశ్వబ్రాహ్మణశబ్దఖండనము, బ్రాహ్మణశబ్దపినాకము		0	2	0
9	విగ్రహారాధన ఖండనఖండనము	...	0	4	0
10	చిత్తూరుజిల్లాతీర్పు విమర్శనము [పత్రికాధిపతి]	...	0	4	0
11	సంగదోషము	...	0	3	0
12	గురిగింజ	...	0	1	0
13	పులిందావివాహము [పత్రికాధిపతి]	...	0	4	0
14	వత్సలనీతిశతకము	...	0	1	0
15	శివానందలహరి [తంగెడ రామకృష్ణకవి]	...	0	4	0
16	లక్ష్మీవిలాసము [రాయసము వెంకటపతి]	...	0	4	0
17	నర్సారావుపేట శతావధానము [తిరుపతివెంకటీయము]		0	3	0
18	పశ్యాంప్రశ్యాం	...	0	2	0
19	పశ్యశబ్దవిచారము	...	0	2	0
20	పురశ్చరణము	...	0	2	0
21	శంతనురాజచరిత్ర	...	0	14	0
22	వర్ణవ్యవస్థ	...	0	4	0
23	స్వర్ణకారవ్యవహారము	...	1	8	0
24	శుద్ధాంధ్రహరిశ్చంద్ర చరిత్రము	...	0	10	0
25	తిరుపతివెంకటేశ్వరతత్త్వము	...	0	1	0
26	సూతసంహిత-ఆంధ్రము	...	2	0	0
27	స్కాందమహాపురాణాంతర్గత నాగరఖండము	...	1	0	0

అభినవసరస్వతీ కార్యస్థానము,
జానపాడు, పిడుగురాళ్ళపోస్టు,
గుంటూరుజిల్లా.